


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | ఆదివారం 17-07-2022 | సంపుటి: 03 | సంచిక: 291 | పేజీలు: 4 | వెల: రూ 3-00







## రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచుతున్నాం : మంత్రి కేటీఆర్



మేడ్చల్ మల్కాజ్‌గిరి : రాష్ట్ర వ్యాప్తంగా విద్యా ప్రమాణాలను పెంచుతున్నామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. దుండిగల్ పరిధిలోని బహదూర్‌పల్లిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. వొకేషనల్ కాలేజీకి కూడా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, సురభి వాణిదేవీతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. 2013లో ఇదే కాలేజీ ఆవరణ నుంచి ఉద్యమంలో భాగంగా సకల జనుల భేరీ నిర్వహించాం. శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ ఇక్కడ్నుంచే ప్రారంభించాం. ఈ కాలేజీలో ఆ రోజు పాడుబడ్డ గోడలు, శిథిలావస్థ భవనాలు ఉండేవి. ఈనాడు ఈ కాలేజీని అద్భుతంగా తీర్చిదిద్దారు. వొకేషనల్ కాలేజీకి కూడా శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మనకంటే మన పిల్లలు ఉన్నతస్థితిలో ఉండాలని తల్లిదండ్రులూ కోరుకుంటారు. అది జరగాలంటే.. ప్రాథమిక, మాధ్యమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు అందరికీ సమాన అవకాశాలు కల్పించాలి. గత 8 ఏండ్లలో కేసీఆర్ విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తున్నారు. అంగన్ వాడీ విద్య నుంచి మొదలుకొంటే యూనివర్సిటీ విద్య వరకు మార్పులు తెచ్చి, విద్యా ప్రమాణాలను పెంచేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రాథమిక నుంచి మాధ్యమిక విద్య వరకు 973 గురుకుల పాఠశాలలు స్థాపించాం. నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా, ఇతర వసతులు కల్పిస్తున్నాం. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం. గురుకుల విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధిస్తున్నారంటే అది ప్రభుత్వ కృషి మాత్రమే అని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ నుంచి ఉన్నత విద్య వరకు రూ. 18 వేల కోట్లు ఖర్చు పెట్టి ఫీజు రియింబర్స్‌మెంట్ అందించాం. మహాత్మా జ్యోతి బాపూలే, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ కింద విదేశీ విద్య కోసం రూ. 20 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఏవియేషన్, ఆటో మొబైల్ యూనివర్సిటీలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వైపు విద్యకు, మరో వైపు ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత 65 ఏండ్లలో ఐదు మెడికల్ కాలేజీలు వస్తే.. జిల్లాకు ఒకటి చొప్పున 33 మెడికల్ కాలేజీలు మంజూరు చేశారు. విద్యా రంగంలో గతంలో జరగని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు జరుగుతున్నాయని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గోదావరి వరదలపై సమీక్ష..
# సీఎం జగన్ కీలక ఆదేశాలు..



అమరావతి: గోదావరి వరదలు, సహాయ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. శనివారం ఉదయం అధికారులతో మాట్లాడిన సీఎం.. గోదావరి వరద ప్రవాహం, తాజా పరిస్థితిపై ఆరా తీశారు. సురక్షిత ప్రాంతాలకు తరలింపుపై సీఎంకు అధికారులు వివరాలందించారు. ఎక్కడా కూడా ప్రాణనష్టం ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. అవసరమైనంత మేర సహాయక బృందాలను వినియోగించుకోవాలన్నారు. మరో 24 గంటలపాటు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం జగన్ ఆదేశించారు. సహాయ శిబిరాల ఏర్పాటు, సౌకర్యాల కల్పనలో తగిన చర్యలు తీసుకోవాలని, సేవలు నాణ్యంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు. వరద బాధిత కుటుంబాలకు రేషన్ పంపిణీ చేయాలని, యుద్ధ ప్రాతిపదికన అన్నికుటుంబాలకు చేర్చాలన్నారు. ప్రతి కుటుంబానికీ 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ బంగాళా దుంపలు, కిలో పామాయిల్, కేజీ ఉల్లిపాయలు అందించాలన్నారు. అలాగే ప్రతి కుటుంబానికి రూ.2 వేలు లేదా వ్యక్తికి రూ.వేయి చొప్పున శిబిరాలు విడిచి వెళ్లేలోగానే పంపిణీ చేయాలని సీఎం తెలిపారు. ఈ పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని.. ప్రతి గంటకూ వరద పరిస్థితిపై తనకు నివేదించాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

## ఓట్ల కోసం తాయిలాల సంస్కృతి దేశానికి ప్రమాదకరం :మోదీ

న్యూఢిల్లీ : ఓట్ల కోసం తాయిలాలిచ్చే సంస్కృతిదేశాభివృద్ధికి చాలా ప్రమాదకరమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ) హెచ్చరించారు. ఉత్తర ప్రదేశ్‌లోని జలౌన్ జిల్లా, ఒరాయ్ సమీపంలోని కైతేరి గ్రామంలో నాలుగు లేన్ల బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వే ను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో శనివారం ఆయన మాట్లాడారు. ఉత్తర ప్రదేశ్‌లో రహదారుల అనుసంధానం లేకపోవడానికి కారణం గత ప్రభుత్వాలేనని చెప్పారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఒకే పార్టీ ఃఏఖ ప్రభుత్వాలు ఉన్నాయని, ఇవి డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలని అన్నారు. అనుసంధానం వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో రాష్ట్రం గొప్పగా పరివర్తన చెందుతోందన్నారు. బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వే వల్ల చిత్రకూట్–ఢిల్లీ మధ్య ప్రయాణ దూరం తగ్గడంతో మూడు నుంచి నాలుగు గంటల సమయం ఆదా అవుతుందని తెలిపారు. అయితే ఈ ఎక్స్‌ప్రెస్‌వే వల్ల కలిగే ప్రయోజనాలు అంతకన్నా ఎక్కువ అని వివరించారు. ఈ ఎక్స్‌ప్రెస్‌వే కేవలం వాహనాల వేగాన్ని పెంచడం మాత్రమే కాకుండా యావత్తు బుందేల్‌ఖండ్‌లో పారిశ్రామిక అభివృద్ధి పుంజుకుంటుందని తెలిపారు. తాయిలాల సంస్కృతి దేశాభివృద్ధికి అత్యంత ప్రమాదకరమని చెప్పారు. ప్రజలు, మరీ ముఖ్యంగా యువత తాయిలాల సంస్కృతి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ( నేతృత్వంలో ఉత్తర ప్రదేశ్ గొప్పగా పరివర్తన చెందుతోందన్నారు. శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడిందని, రహదారుల అనుసంధానం వేగంగా మెరుగుపడుతోందని చెప్పారు. గతంలో వీటి పరిస్థితి ఎలా ఉండేదో ఓసారి గుర్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఉత్తర ప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. తాము కేవలం వర్తమానం కోసం నూతన సదుపాయాలను సృష్టించడం మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఏడు జిల్లాల గుండా బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించారు. దీనికి రూ.14,850 కోట్లు ఖర్చయింది. 2020 ఫిబ్రవరిలో దీనికి మోదీ శంకుస్థాపన చేశారు. 28 నెలల్లో దీని నిర్మాణం పూర్తయింది.



## రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై దుష్ప్రచారం : ఎంపీ విజయసాయి రెడ్డి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా ఎదుర్కొనలేకే చంద్రబాబు, నాయకులు తనపై తప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి మండిపడ్డారు. దుష్ప్రచారాలు మానుకోకపోతే చంద్రబాబుపై పదింతలు దుష్ప్రచారం చేసేందుకు తన వద్ద ఆదారాలతో సహ ఉన్నాయని వెల్లడించారు. అడాన్ కంపెనీతో తనకు సంబంధాలు ఉన్నాయని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఖండించారు. పరిధిలు దాటితే సహించబోమని చంద్రబాబు, లోకేశ్‌ను హెచ్చరించారు. తాను ఏనాడు కూడా మహిళ కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయలేదని అన్నారు. వైసీపీ బురద చల్లాలనే ఆలోచనను మానుకోవాలని సూచించారు. ఎదుటివారి బురద చల్లి ఆనందించే వారిలో చంద్రబాబు ముందంజలో ఉంటారని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలో వేలాది కోట్ల రూపాయలను ఎగ్గొట్టిన ఘనత చంద్రబాబు మనుషులదేనని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా బూతులు తిడితే తాము కూడా అదే పని చేయవచ్చని కాని



తాము అలా చేయబోమని, వైసీపీ విలువలు గల పార్టీ అని పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు తనకు వరుసకు 'అన్న' అవుతారని వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి తెలిపారు. తన భార్య సోదరి కూతురిని తారకరత్నతో వివాహం జరిగిందని ఈ పరంగా చూస్తే తనకు చంద్రబాబు బంధువు అవుతారని వ్యాఖ్యానించారు.

## అంబేద్కర్ పేరును తొలగించి జగన్ పేరును పెట్టడమా ? : చంద్రబాబు



అమరావతి : టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదివేందుకు " అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి" పథకాన్ని అమలు చేశామని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు తెలిపారు. అయితే ఈ పథకానికి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ పేరును తొలగించి జగన్ పేరు పెట్టుకోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఇవాళ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు." అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి" కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 15 దేశాల్లో పీజీ, పీహెచ్ డీ, ఎంబీబీఎస్ వంటి ఉన్నత చదువులు చదివేందుకు రూ.15 లక్షల ఆర్థిక సాయం చేశామని వెల్లడించారు. బీసీ, మైనారిటీ విధ్యార్థులకు "ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ" పథకం కింద రూ.15 లక్షలు, ఈబీసీ, కాపు విద్యార్థులకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేశామని పేర్కొన్నారు. మొత్తం 4528 మంది విద్యార్థుల విదేశీ విద్యకు రూ.377.7 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించామని వెల్లడించారు. విదేశీ విద్యానిధి పథకానికి వెంటనే అంబేద్కర్ పేరు పెట్టాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## ధవళేశ్వరం వద్ద గంట గంటకూ పెరుగుతున్న వరద ఉద్ధృతి

అమరావతి : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి జిల్లాలోని ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గంట గంటకూ వరద ఉద్ధృతి భారీగా పెరుగుతుంది. మధ్యాహ్నం బ్యారేజీ వద్ద 20.60 అడుగుల నీటిమట్టం ఉండగా ప్రస్తుతం 21.30 అడుగులకు చేరుకుంది. బ్యారేజీ నుంచి 25.08 లక్షల క్యూసెక్కుల వరద నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. వరద మరింత పెరిగితే ఆరు జిల్లాలపై ప్రభావం కనిపించే అవకాశాలు ఉన్నాయి. కోనసీమలో 21, తూర్పుగోదావరిలో 9 మండలాలపై వరద ప్రభావం కనిపిస్తోంది. అల్లూరి జిల్లాలో 5, పశ్చిమగోదావరి జిల్లాలోని 4 మండలాలపై వరద



ప్రభావం పడనుంది. ఏలూరులో 3, కాకినాడ జిల్లాలో 2 మండలాల కూడా ముంపు బారిన పడే అవకాశముంది. ఇప్పటివరకు 62,337 మందిని 220 పునరావాస కేంద్రాలకు తరలించారు. దీంతో గోదావరి తీర ప్రాంతాల్లోని లంక గ్రామాలు ముంపుబారిన పడ్డాయి. చుట్టూ వరద నీరు వచ్చి చేరడంతో వారిని అధికారులు పునరావాసాలకు తరలించారు. దాదాపు కరెంట్ స్తంభం మూడింతల వరకు నీరు వచ్చి చేరడంతో అనేక ఇళ్లు నీట మునిగాయి. ఇళ్లల్లోని సామగ్రి గోదావరి పాలైంది. పంటలు నీట మునిగాయి. కోనసీమ జిల్లాలో తీరానికి ఆనుకుని ఉన్న వందకుపైగా లంక గ్రామాల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది.

## గోదారమ్మ ఉగ్రరూపం..

### తాగేందుకు నీళ్లు కూడా ఇవ్వలేదని బాధితుల ఆవేదన



గోదావరి వరద ఉధృతి కారణంగా భద్రాచలం నీట మునిగింది. ఎటు చూసినా వరద నీరే కనిపిస్తోంది. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో నివాసితులు కట్టుబట్టలతో సురక్షిత ప్రాంతానికి వెళ్లారు. ఈ సందర్భంగా వరద బాధితులు ఆందోళనకు దిగారు. కరకట్ట పొడిగింపుపై హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై బైఠాయించి సుభాష్ నగర్ వరకు కరకట్టను పొడగించాలని నినాదాలు చేశారు. వరదల్లో చిక్కుకున్న తమకు తాగేందుకు నీరు కూడా లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని కన్నీంటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మంత్రి వచ్చి ఫొటోలు తీసుకుని వెళ్లిపోయారు. సమస్యలు మాత్రం పరిష్కరించలేదు. కరకట్ట పొడిగించి తమకు న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే వీరయ్య వరద బాధితులకు మద్దతు తెలిపారు. ఇక, అధికారులు సుభాష్ నగర్ ప్రజలతో చర్చలు జరుపుతున్నారు. మరోవైపు.. గోదారమ్మ కొంచెం శాంతించింది. ప్రస్తుతం గోదావరి వరద ప్రవాహం భద్రాచలం వద్ద 70.3 అడుగులకు నీటి మట్టం చేరుకుంది. కానీ, మూడో ప్రమాద హెచ్చరిక మాత్రం కొనసాగుతోంది. మరో 24 గంటలు కీలమని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## బటన్ నొక్కి డయేరియా, విషజ్వరాలు తగ్గించేస్తారా?: లోకేష్

అమరావతి: రాష్ట్రంలో విషజ్వరాలు విజృంభిస్తున్నప్పటికీ జగన్ సర్కార్ పట్టించుకోవడం లేదంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ మండిపడ్డారు. "జగన్ రెడ్డి గారు మీరు పంపే ఫ్యామిలీ డాక్టర్ వచ్చేలోగా జనాలు బతికేలా లేరు. సాక్షి రాతల మాయా ప్రపంచం నుంచి బయటికొచ్చి వాస్తవం చూస్తే తేంపల్లిలో మరణ మృదంగం కనిపిస్తుంది. విషజ్వరాలతో వారం రోజుల్లో ఆరుగురు మృతి చెందారు. వాంతులు, విరేచనాలతో 70 మంది తీవ్ర అస్వస్థతకి గురై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మాటల ముఖ్యమంత్రి, ప్రకటనల ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటి? బటన్ నొక్కి డయేరియా, విషజ్వరాలు తగ్గించేస్తారా?" అంటూ లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సంపాదకీయం

ఆదివారం 17-07-2022

## చివరి సమావేశాలకు వ్యూహాలు

పార్లమెంట్ సమరానికి వేళయ్యింది. ఎప్పటిలాగే.. అధికారపక్షంపై దాడికి రెడీ అయింది ప్రతిపక్షం. విపక్షాలపై ఎదురుదాడికి వ్యూహాలు రచిస్తోంది అధికార పార్టీ. నిత్యావసరాల దగ్గర నుంచి ఇంధన ధరల దాకా చుక్కలనంటుతున్న ప్రస్తుత తరుణంలో ఈనెల 18 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరగబోతున్నాయి. సామాన్య ప్రజలపై పెను భారం మోపుతున్న మోదీ సర్కారు తీరును పార్లమెంట్‌లో ఎండగట్టేందుకు వ్యూహాలు రచిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఇటీవల ఆ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అధ్యక్షతన కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజీ కమిటీ బృందం సమావేశమైంది. దాదాపు గంట పాటు అనేకాంశాలపై చర్చించింది కమిటీ. దేశంలో నిరుద్యోగం, రూపాయి పతనంతో పాటు తూర్పు లద్దాఖ్ సరిహద్దు వెంట పరిస్థితులపై పార్లమెంట్‌లో చర్చించాలని నిర్ణయించింది కాంగ్రెస్.సామాన్య ప్రజలను ప్రభావితం చేస్తోన్న గ్యాస్ ధరల పెరుగుదలను ప్రధానంగా ప్రస్తావించనున్నట్టు ఆ పార్టీ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ స్కీమ్ అగ్నిపథ్ అంశాన్ని సైతం లేవనెత్తనున్నట్లు చెప్పారు. పార్టీ నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో ఉన్నారని తెలిపారు.విధ రాష్ట్రాల సీఎంలు, నేతలతో ఫోన్లో సీఎం కేసీఆర్ చర్చలు జరిపారు. మమతా బెనర్జీ, అర్వింద్ కేజ్రీవాల్‌తో చర్చించిన సీఎం.. తేజస్వీయాదవ్ ,అఖిలేశ్ యాదవ్‌తో, శరద్ పవార్‌లతో మాట్లాడారు. కేంద్రంపై పోరాటానికి కలసి రావాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. మరో వైపు కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం కేసీఆర్ ఇటీవల కాలంలో తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 10వ తేదీన సీఎం కేసీఆర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశం ఏ రకంగా ఇబ్బంది పడుతుందనే విషయాన్ని వివరించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై కూడా పార్లమెంట్ సమావేశాల్లో టీఆర్ఎస్ నిలదీసే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కొనకుండా, రైతులను మిల్లర్లను ప్రభుత్వాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ం ఇబ్బంది పెడుతుందని టీఆర్ఎస్ సర్కార్ అభిప్రాయంతో ఉంది. ఈ విషయమైపోరాడాలని పార్లమెంట్ లో టీఆర్ఎస్ ఎంపీలు పోరాటం చేయనున్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేస్తున్న తెలంగాణ విషయంలో కేంద్రం పొంతనలేని ద్వంద్వం వైఖరిని దుర్మార్గ విధానాన్ని నిలదీయాలని సిఎం నిర్ణయించారు.రాష్ట్రంలో జరుగుతున్న సోషల్ ఆడిట్ గురించి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలుమార్లు ప్రశంసించడంతో పాటు అవార్డులు ఇచ్చిన విషయాన్ని టీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. కానీ, నేడు కేంద్ర ప్రభుత్వం మాట మార్చిందని టీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.రోజు రోజుకూ దేశ ఆర్థిక వ్యవస్థ పతనమౌతున్నదని ఆర్థిక వేత్తలు ఆందోళన చెందుతున్నారన్నారని టీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. క్షీణిస్తున్న రూపాయి విలువే అందుకు నిదర్శనంగా దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు. రూపాయి పతనం పై కేంద్రాన్ని ఉభయ సభల సాక్షిగా నిలదీయాలని సిఎం కెసిఆర్ ఎంపీలకు సూచించనున్నారు.పార్లమెంట్ సమావేశాల బీజేపీ పార్లమెంటరీ బోర్డు సమావేశం నిర్వహించనుంది.పార్లమెంట్ అనెక్స్ భవనంలో జరిగే ఈ సమావేశానికి హాజరుకావాల్సిందిగా లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు పార్టీ నాయకత్వం ఆదేశాలు జారీ చేసింది. కాగా.. ఒకవైపు పార్లమెంటరీ వర్షాకాల సమావేశాలు జరుగుతున్నందున ఉభయ సభల్లో అనుసరించాల్సిన వ్యూహాన్ని ఖరారు చేయనున్నది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టనున్న బిల్లులు వాటిపై జరిగే చర్చలో పాల్గొనే అంశాలపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈనేపథ్యంలో మరోవైపు ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఆమోదయోగ్యమైన అభ్యర్థిని ఎంపిక చేసే విషయాన్ని కూడా చర్చి జరగనుంది. కాగా.. ఈ సమావేశంలో తర్వాత ఉపరాష్ట్రపతి అభ్యర్థి పేరును అధికారికంగా ఎన్డీఏ తరుపున ప్రకటింఏ అవకాశం ఉ ందనే టాక్.. జూలై 18న నిర్వహించే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.. అయితే ఈ సమావేశాల్లో ఎటువంటి పరిణామాలు ఎదురవుతాయో రాజకీయంగా తీవ్ర ఆశక్తి కరంగా మారింది. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోన్న టీఆర్ఎస్.. ఈసారి పార్లమెంట్ కేంద్రంగా గళం విన్పించే చాన్సుంది. విభజన సమస్యల పరిష్కారంతో పాటు.. నిత్యావసర ధరల పెరుగుదలనూ టీఆర్ఎస్ ఎంపీలు ప్రస్తావించే అవకాశముంది.ఇక.. బ్రిటిష్ పాలనలో నిర్మించిన పార్లమెంట్ భవనంలో చివరి సమావేశాలు ఇవే. ఈనెల 18 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. డిసెంబరులో జరిగే శీతకాల సమావేశాలు నూతన సెంట్రల్ విస్తాలో జరుగుతాయని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

# సీనియర్ మంత్రుల్లో అసంతృప్తి...

విజయవాడ జూలై 16,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంత్రి వర్గంలో మంత్రులంతా సమానమే. సీనియర్ అయినా జూనియర్ అయినా ఎవరికీ పెద్దగా అధికారాలు ఏమీ ఉండవు. అందుకే మంత్రులు ఎక్కడ ఎప్పుడు మాట్లాడినా మాటకు ముందోసారి మాట చివరన మరోసారీ, జగన్ నామస్మరణ చేస్తుంటారని అంటారు. అది నిజమే. మొన్నీ మధ్య రెండు రోజుల పాటు జరిగిన వైసీపీ ప్లీనరీలో మాట్లాడిన, మంత్రులు, మాజీ మంత్రులు అంతా అదే పనిచేశారు.అఫ్కోర్స్ , పనిలో పనిగా టీడీపీ, జన సేన నాయకులను తిట్టి పోశారనుకోండి, అది వేరే విషయం. చివరకు ప్లీనరీ పెట్టిందే అందుకు, అన్నట్లుగా మంత్రులు , మాజీలు జగనన్నకు చెవి విందు చేశారు, జగన్ రెడ్డి చిద్విలాసంగా నవ్వుకుంటూ, ఎంజాయ్ చేశారు. అయితే, జగన్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రులంతా సమానమే అయినా, జూనియర్లు కొంచెం ఎక్కువ సమానమనే మాట ఒకటి కొత్తగా వినిపిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, 2019 ఎన్నికలలో గెలిచిన తర్వాత మంత్రి వర్గం కూర్పులో, ఒక 'విచిత్ర' 'వికృత' ప్రయోగం చేశారు. మంత్రి పదవులు ఆశించిన సీనియర్లు చాలా మందిని పక్కన పెట్టారు. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చారు. అంతే కాదు, మంత్రి వర్గం పదవీ కాలాన్ని రెండు ముక్కలు చేశారు. మంత్రి వర్గం తొలి సమావేశంలోనే, మీరు పదవిలో ఉండేది రెండున్నర సంవత్సరాలే, రెండున్నర సంవత్సరాలు అయిపోగానే, మీరంతా మాజీలు అయిపోతారు. సెకండ్ బ్యాచ్ మినిస్టర్స్ వస్తారని మొహమాటం లేకుండా మంత్రుల ముఖం మీదనే చెప్పేశారు.అనుకున్నట్లుగా ఖచ్చితంగా రెండున్నర సంవత్సరాలకు కాక పోయినా, ఓ మూడు నాలుగు నెలలు కొవిడ్ ఎక్స్టెన్షన్ ఇచ్చి, ఏప్రిల్ 11 న మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేశారు. అంతకు ముందే మంత్రులంతా రాజీనామా చేశారు. సో.. ముందుగా అనుకున్న విధంగా మంత్రులంతా మాజీలు అయిపోతారని ప్రచారం జరిగినా, చివరకు జగన్ రెడ్డి, 14 మంది కొత్తవారిని తీసుకుని. 11 మంది పాతవారికి మళ్ళీ అవకాశం కల్పించారు. అయితే, అలా మళ్ళీ తీసుకున్న వారిలో కొందరికి మాత్రమే ప్రాధాన్యత గల శాఖలను ఇచ్చారు, ఇంకొందరిని ఎందుకనో సైడ్ ట్రాక్ చేశారని, అంటారు. అలా సైడ్ ట్రాక్ చేసిన మంత్రులలో సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అంతకు ముందు రాజధాని వ్యవహారాలను చక్కపెట్టే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖను ఇచ్చిన బొత్సకు, సెకండ్ హాఫ్'లో ఆయనకు అస్సలు రుచించని, విద్యా శాఖను ఇచ్చారుఅదొకటి చాలదన్నట్లుగా, ఇప్పుడు అక్కడ కూడా పొమ్మనకుండా పొగపెట్టే ప్రయత్నం ఏదో జరుగుతోందని అనుమానాలు పార్టీ సర్కిల్స్ లో గుప్పు మంటున్నాయని అంటున్నారు. విద్యా శాఖ అధికారులు, మంత్రిని పక్కన పెట్టేసి తమ పని తాము చేసుకుపోతున్నారు. దాంతో విద్యా శాఖలో ఏమి జరుగుతోందో, విద్యా శాఖ మంత్రికి తెలియని ఒక విచిత్ర పరిస్థితి నెలకొందని అంటునారు. జీవోలు వచ్చేస్తున్నాయి. ఎలా వస్తాయంటే.. అది అంతే, అనే సమాధానం వస్తోందని, మంత్రి అనుచరులు ముఖాలు మాడ్చుకుంటున్నారు. అంతేకాదు, మంత్రిగారి ఆదేశాలను అధికారులు పట్టిచుకోవడం లేదని అంటున్నారు. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో పాఠశాలల విలీనంపై చాల పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో మంత్రి బొత్స విలీనం ప్రక్రియను వెంటనే అపేయాలని అధికారులను ఆదేశించారు. అయితే అధికారులు మంత్రి ఆదేశాలను పట్టించుకోలేదు సరి కదా పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రి రివ్యూ మీటింగ్ పెడితే, సగం మంది అధికారులు అసలు రాలేదు. వచ్చిన సగం మంది మంత్రి ఆదేశాలు అక్కడే చెత్త బుట్టలో పడేసి చక్కా పోయారని, సెక్రటేరియట్ వర్గాల సమాచారం.ఇలా మంత్రిని అధికారులు పట్టించుకోవడం లేందంటే, ముఖ్యమంత్రి నుంచి అలాంటి మౌఖిక ఆదేశాలు వచ్చి ఉంటాయని, లేదంటే, అధికారులు మంత్రిని అంతలా చిన్నచూపు చూడరని అంటున్నారు. అదొకటి అలా ఉంటే, మొగుడు కొట్టినందుకు కాదు, తోడి కోడలు నవ్వినందుకు, అన్నట్లుగా బొత్స సహా మరి కొందరు సీనియర్ మంత్రులు తమకు విలువలేకుండా పోయిందనే కంటే, రాజకీయాల్లో ఇంకా పూర్తిగా బొడ్డయినా ఉడని కుర్ర మంత్రుల హవా చూసి కొంచెం చాలా అవమానం ఫీల్ అవుతున్నారని అంటున్నారు. ఆరోగ్య మంత్రి విడదల రజనీ వయసు బొత్స సత్యనారాయణ అనుభవం అంత ఉండదు, అయినా, ఆమె రాష్ట్రంలో ఎక్కడ ఏ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీకి వెళ్లినా.. అధికారులు బారులు తీరి నిలబడుతున్నారు. సమీక్ష సమావేశం అంటే, చెప్పిన సమయానికంటే ముందుగానే వచ్చి చేతులు కట్టుకుని నిలబడుతున్నారు. అదే బొత్సా వారో మరో సీనియర్ మంత్రో ఆకస్మిక తనిఖీ ఆలోచనే చేయలేని పరిస్థితి ఉందని, అందుకే, వెళ్లి పదిమంది ముందు తమను తాము బయటేసుకోవడం ఎందుకనో ఏమో అలాంటి ఆలోచనలే చేయడం లేదని అంటున్నారు. సమీక్షలు కూడా మొక్కుబడిగా, పిచ్చాపాటి మాటలతో సరిపుచ్చడమే కానీ, సమీక్ష చేసి ఆదేశాలు ఇవ్వడం అనేది మంత్రులు మరిచి పోయారని అంటున్నారు. అయితే బొత్స సహా కొందరు సీనియర్లను ఉద్దేశపూర్వకంగా అవమానిస్తున్నారని, ఈ విషయంపై సీనియర్ మంత్రులు అసంతృప్తితో ఉన్నారని అంటున్నారు. అయితే, అలవి కాని చోట అధికులం అనరాదు అనే ఇంగిత జ్ఞానంతో విద్యామంత్రి బొత్స మౌనంగా, సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారని అంటున్నారు. అయితే. ముఖ్యమంత్రి ఎందుకు సీనియర్ మంత్రులకంటే జూనియర్ మంత్రులకు ప్రాధాన్యత ఇస్తున్నారంటే, అభద్రతాభావం అనే సమాధానమే వస్తోంది. నిజానికి పార్టీలో, ప్రభుత్వంలో మరో అధికార బిందువు ఉండరాదనే జగన్ రెడ్డి చెల్లి షర్మిల, తల్లి విజయమ్మను పొరుగు రాష్టానికి పంపించారు

## ప్రకాశం ఫ్యాన్ కింద ఉక్కిరి బిక్కిరి

ఒంగోలు, జూలై 16, ఆ నియోజకవర్గంలో అధికారపార్టీకి వారిద్దరు ప్రధాన నాయకులు. ఇద్దరూ పెద్ద పదవుల్లోనే ఉన్నారు. కాకపోతే కలిసి సాగే పరిస్థితిలేదు. అసమ్మతి నేతలను చేరదీసేవాళ్లు ఒకరు.. పట్టుకోల్పోకుండా ఎత్తుగడలు వేసేది ఇంకొకరు. ఇంకేముందీ నిత్యం రచ్చే. అదెక్కడో ఈ స్టోరీలో చూద్దాం.ప్రకాశం జిల్లా రాజకీయాల్లో ఉన్న సీనియర్ నాయకుల్లో మానుగుంట మహీధర్ రెడ్డి ఒకరు. మాజీ మంత్రి. 2019 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరి మరోసారి కందుకూరు ఎమ్మెల్యే అయ్యారు. ముక్కుసూటిగా ఉండే మహీధర్‌రెడ్డి సొంత ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. హైకమాండ్‌కు విధేయత ప్రకటించక పోయినా ప్రజలకు దగ్గరగా ఉంటూ తన పని తాను చేసుకుంటూ పోతున్నారు. దీంతో ఆయన దూకుడికి బ్రేక్ వేయాలని భావించారో ఏమో.. ఇదే ప్రాంతానికి చెందిన తూమాటి మాధవరావును ఎమ్మెల్సీని చేశారు. అప్పటి నుంచి కందుకూరు వైసీపీలో తకథిమితోం అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది.2019 ఎన్నికలకు ముందే మాధవరావు కందుకూరు వైసీపీ ఇంఛార్జ్‌గా ఉన్నారు. ఆ ఎన్నికల్లో ఆయనకే వైసీపీ టికెట్ ఇస్తారని భావించినా.. చివరిక్షణంలో మహీధర్‌రెడ్డికి ఛాన్స్ దక్కింది. ఆ కారణంతో ఇద్దరి మధ్య గ్యాప్ వచ్చిందని చెబుతారు. పైగా అభివృద్ధి పనుల విషయంలో అధికారుల తీరును బహిరంగంగానే తప్పుపట్టేవారు మహీధర్‌రెడ్డి. ఆయన తీరు పార్టీలో కొంత చర్చకు దారితీసింది. ఇంతలోనే మాధవరావు ఎమ్మెల్సీగా రావడంతో చాలా మార్పు వచ్చింది. నియోజకవర్గంలో జరిగే కార్యక్రమంలో ఆయన చురుకుగా పాల్గొంటున్నారు. అయితే కోల్డ్‌వార్ బయటపడింది మాత్రం నెల్లూరు వైసీపీ ప్లీనరీలోనే. స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలతో కలిసి మహీధర్‌రెడ్డి ప్లీనరీకి వెళ్లగా.. ఎమ్మెల్యేకు వైరివర్గంగా గుర్తింపు పొందిన వాళ్లను తీసుకెని మాధవరావు హాజరయ్యారు. ఇది పార్టీ వర్గాల్లో చర్చకు దారితీసింది.మహీధర్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని.. కందుకూరుకు చెందిన వైసీపీ నేతలు కొందరు పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారట. ఆ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారట మహీధర్‌రెడ్డి. ఆ విషయాన్ని ప్లీనరీలో ప్రస్తావించారట. సహనానికి కూడా ఓ హద్దు ఉంటుందనేలా హెచ్చరించే ధోరణిలో చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.మహీధర్ రెడ్డి వ్యాఖ్యలు కొందరికి రుచించక పోయినా పార్టీ ప్రయోజనాలు కాపాడుకోవటం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నట్టుగా కొందరు ఆయనతో ఏకీభవిస్తున్నారట. గతంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం జడ్పీ ఆఫీసులో అర్ధరాత్రి వరకూ నిరసన వ్యక్తం చేశారని గుర్తు చేస్తున్నారట. ఈ వాదన తర్వాత రెండు వర్గాలు బలంగానే పావులు కదుపుతున్నట్టు స్పష్టమవుతోంది. కాకపోతే సమస్య శ్రుతిమించకుండా అధిష్ఠానం క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నారట కార్యకర్తలు. వచ్చే ఎన్నికల్లో మహీధర్‌రెడ్డిని మార్చి తూమాటికి టికెట్ ఇస్తారో లేక.. ఆ జోలికి వెళ్లకుండా ఇద్దరినీ కలిసి పనిచేసుకోవాలని చెబుతారో కానీ.. ఈలోపు రెండు పవర్ సెంటర్స్ వల్ల గందరగోళానికి దారితీస్తోందని వాదించేవాళ్లు లేకపోలేదు. మరి.. రానున్న రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

## ఎప్పటికప్పుడు కొత్త వ్యూహాలు

విజయవాడ జూలై 16,రానున్న ఎన్నికలు చంద్రబాబు చివరి ప్రయత్నమనే చెప్పాలి. ఎటువంటి ప్రయోగాలు చేయలేని పరిస్థితి. కేవలం చంద్రబాబు ఇమేజ్ పైనే గెలుపోటములు ఆధారపడి ఉన్నాయి. ప్రజల్లో ఎంత మేరకు గ్రాఫ్ ఉందనేది తెలియదు. చేయించుకుంటున్న సర్వేలు నమ్మడానికి వీలులేదు. సభలకు వస్తున్న జనాలను చూసి సంబరపడితే సరిపోదు. ఆ సంగతి నలభై ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. తనకు వస్తున్న నివేదికలన్నీ సరైనవు కావని తెలుసు. వీటిని నమ్ముకుని ఒంటరిగా బరిలోకి దిగితే బూమ్‌రాంగ్ అవుతుందేమోనన్న భయం అందుకే చంద్రబాబు నిత్యం ఫ్రస్టేషన్ లోనే ఉన్నట్లు కన్పిస్తుంది. ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. ఒంటరిగా పోటీ చేయలేరు. అలాగని పొత్తుల కోసం తాపత్రయపడితే అవతలి పక్షం నుంచి ఎలాంటి డిమాండ్ వస్తుందన్నది తెలియదు. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి తెలుగుదేశం పార్టీది. 2004, 2009 ఎన్నికల్లో వరసగా ఓటమి పాలయినా పార్టీ పరిస్థితి 2014లో ఇంత దీనంగా అయితే లేదు. కానీ 2019 ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత పార్టీ గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. పొత్తుల కోసం.... దీనివల్లనే తాను మిత్రపక్షాలు అనుకుంటున్న వారు సయితం కాలరెగరేసే పరిస్థితికి వచ్చారు. పొత్తులకు ఇంకా సమయం ఉన్నప్పటికీ రానురాను ఆ పార్టీలు కూడా బలపడే అవకాశాలు కన్పిస్తున్నాయి. అప్పుడు వారి డిమాండ్లకు తలొగ్గాల్సి ఉంటుంది. సీట్ల సంఖ్యలోనూ, మరేదైనా "ముఖ్య"మైన అంశంమైనా చివరి సమయంలో పట్టుబడితే అసలుకే ఎసరు వస్తుంది. తమ సామాజికవర్గం నేతను చంద్రబాబు కాదన్నారని ఆ వర్గం పూర్తిగా దూరమయ్యే అవకాశముంది. అలాగని పట్టువిడుపులకు పోలేదని పరిస్థితి టీడీపీ అధినేతది.

## 44 గ్రామాల్లో కన్నీరు...

రాజమండ్రి, జూలై 16, రదల్లో లంక గ్రామాలకు సంబందాలు తేగిపోయాయి అని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చెప్పారు. గోదావరి వరదల్లో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 44 లంక గ్రామాలూ ముంపుకు గురికావడంతో ప్రజలని ఏలూరు జిల్లాలోని పునరావాస కేంద్రాలకి పంపారు.చాలా కుటుంభాలు దగ్గరలోని కొండల పైకి వెళ్ళిపోయారు. పశ్చిమగోదావరి జిల్లా చివరి గ్రామలో బుదవారం వరదనీరు గ్రామాలలోకి చేరడంతో అక్క డ ప్రజల పరిస్థితి దారుణం గా ఉంది. అన్ని లంక గ్రామాలకి సంబంధాలు తెగిపో యాయి అని అధికార్లు చెప్పారు.165 మంది పిలలని3,239 మంది భాదితులని సురక్షిత ప్రాంతాలకి తరలించినట్టు ఏలూరు జిల్లా కలెక్టర్ వి.ప్రసన్న కుమార్ చెప్పారు. ప్రజలని తరలించడానికి మోటార్ బోట్స్ ని ఏర్పాటు చేసా మని, అవసరం ఐతే మరికొంతమందిని తరలిస్తామని చెప్పారు.కొండల మీదకి వెళ్ళిన వారికీ తర్పలిన్లు, తాగునీరు, పాలు, ఆహారం, సోలార్ లిఫ్టు అందచేసినట్టు కలెక్టర్ చెప్పారు. వేలేరుపాడు, కుకునూరు, మండలాల్లో చిగురుమామిడి, కొత్తూరు, రేపాకగొమ్ము, రుద్రమకోట గ్రామాలలో వరద ఉధృతి ఎక్కువగా ఉంది. ప్రజల తరలింపుకు కోసం 9 పడవలని ఎర్పాటుచేసారు. 48 వైద్య శిబి రాలు, 12 పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసినట్టు ప్రసన్న కుమార్ తెలిపారు. ఆర్.డి.ఓ, నీటిపారుదల, గిరిజన సంక్షేమశాఖ, వైద్యఆరోగ్య శాఖ అధికారులతో పరిస్థితి సమీక్షించిమరిం తమందిని సహాయక శిబి రాలకి తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభావిత గ్రామాల ప్రజలని దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీ, ఉప్పేరు నివాసం, శివకాశీపురం, పల్లపుగూడెం, కైవాక, నెమలిపురం పునరావాస కాలనీలకు మార్చా రని కలెక్టర్ చెప్పారుపశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నర్సాపురం,ఎలమంచిలి,ఆచంట మండలాల్లోని మారుమూల గ్రామాల్లో పర్యటించారు.దొడ్డిపట్ల గ్రామం వద్ద ఉన్న నదీ పరిస్థితిని ఆమె అడిగి తెలుసుకున్నారు. ధవళే శ్వరం వద్ద సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద మూడవ హెచ్చరిక జారీ చేస్తే ముంపుకి గురి అయ్యే గ్రామాల ప్రజలని సహాయక శిబిరాలకు తరలిస్తాము అని శ్రీమతి ప్రశాంతి చెప్పారు. కనకాయలంక, బాడవ, ఎస్టీ కాలనీ, పాత నర్సాపురం కాలనీ తదితర ప్రాంతాల్లో వరద ప్రభావం ఉంటుందని, వాటిని తరలించేం దుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.కోనసీమ జిల్లాలోని తూర్పు, మధ్య గోదావరి డెల్టా పరిధిలోని చాలా మండలాల్లోకి బుధవారం వరద నీరు చేరడంతో జనజీవనం స్తంభించింది.గోదావరి దాని శాఖలయిన వృద్ధ గౌతమి, వశిష్ట , వైనతేయ యాభై–ఒక్క లంక గ్రామాలూ ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నుండి విడుదలవుతున్న వరద నీరు గ్రామాలలోకి చేరుకుంటోంది.ఎస్ఏసీ బ్యారేజీ నుంచి15.7లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీటిని విడుదల చేస్తున్నామని, పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి భారీగా ఇన్ ఫ్లో వస్తునందునరానున్న 48 గంటలలో ఇన్ ఫ్లో పెరిగే అవకాసం ఉందని రివర్ కన్జ ర్వేటర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్.కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఎన్ఏసి బ్యారేజీ ఇన్ ఫ్లో 17.75 లక్షల క్యూ సెక్కులు వచ్చినప్పు డు మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. 18 వరద ప్రభావిత మండలా లలో సహాయక శిబిరాలు ఏర్పాటు చేయడం తో పాటు ఆహారం,ప్రాదమిక అవసరాలు అందిస్తున్నామని కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చెప్పారు.

## పొమ్మన లేక పొగబెడుతున్నారా

అనంతపురం, జూలై 16, ఆమెను పొమ్మన లేక పొగ పెడుతున్నారా? మూడేళ్లుగా మహిళా నేత విషయంలో జరుగుతోంది అదేనా? తాజాగా ఒక మీటింగ్‌కు వెళ్లారని షోకాజ్ నోటీసు ఇచ్చి.. సస్పెండ్ చేసినంత పని చేశారా?శింగనమల. టీడీపీకి పెద్ద తలపోటుగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రధానమైనది. మూడేళ్లుగా పార్టీలో విభేదాలు కొనసాగుతున్నాయి. ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గమైన శింగనమలలో టీడీపీ అధిష్ఠానం చేసిన కొన్ని తప్పిదాలతో సమస్య జఠిలంగా మారిందనేది తమ్ముళ్లు చెప్పేమాట. అందుకే సమస్య ఎప్పుడు ఏ రూపంలో బయటకు వస్తుందో అంతుచిక్కని పరిస్థితి ఉ ంది.శింగనమలలో టీడీపీని శమంతకమణి కుటుంబం లీడ్ చేస్తుండేది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న యామినీబాలపై వ్యతిరేకత రావడంతో 2019లో బండారు శ్రావణికి టీడీపీ ఛాన్స్ ఇచ్చింది. కానీ.. ఎన్నికల్లో చేదు ఫలితం తప్పలేదు. ఎన్నికల తర్వాత పరిస్థితి మారిపోయింది. టీడీపీలోని వర్గపోరు ముదురు పాకాన పడింది. పార్టీలోని సీనియర్లను పట్టించుకోవడం లేదని శ్రావణిపై అధిష్ఠానానికి ఫిర్యాదులు వెళ్లాయి. దాంతో సమస్యను సర్దుబాటు చేస్తారని టుమెన్ కమిటీని ఏర్పాటు చేసింది టీడీపీ. ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నర్సానాయుడు ఆ కమిటీలో ఉన్నారు. కానీ.. టుమెన్ కమిటీపైనా పార్టీలో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. చివరకు కమిటీలోనే విభేదాలు పొడచూపాయి. ఆ తర్వాత శింగనమలలో టీడీపీ పరిస్థితి మరింత దిగజారించంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో నియోజకవర్గ నేతలతో మాట్లాడి అంతా సెట్ చేసినట్టు ప్రచారం జరిగింది. ఆ తర్వాత బండారు శ్రావణి శింగనమలలో యాక్టివ్ అయ్యారు. కానీ.. పరిస్థితులు మళ్లీ మొదటికి వచ్చాయి. పుట్లూరు మండలం కొండాపురంలో చంద్రన్న రైతు గ్రామ పోరు గర్జన నిర్వహించారు. కార్యక్రమానికి ఆహ్వానించడంతో శ్రావణి వెళ్లారు. అయితే ఆ సభకు ఎందుకు వెళ్లారని జిల్లా నేతలు శ్రావణిని వివరణ అడగటం చర్చగా మారింది. దీనిపై పార్టీ నేతలు కాల్వ శ్రీనివాసులు, బీటీ నాయుడుకు ఫిర్యాదు చేశారట. టీడీపీలో విభేదాలు సృష్టించేలా.. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని మండిపడుతూ.. అసలు శ్రావణి ఏ హోదాతో చేస్తున్నారని ప్రశ్నలు గుప్పించారట.ఈ ప్రశ్నలకు శ్రావణి గట్టిగానే బదులిచ్చినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తనను మూడేళ్ల క్రితమే శింగనమల టీడీపీ ఇంఛార్జ్‌గా నియమించారని వ్యతిరేకవర్గానికి బదులిచ్చారట. ఒకవేళ ఇంఛార్జ్ పదవి నుంచి తీసేసినట్టు చెబితే.. ఆధారాలు చూపించాలని ఎదురు ప్రశ్నించారట. పార్టీలో గొడవలకు కారణం అవుతున్నవారిపై గతంలో తాను ఇచ్చిన ఫిర్యాదుపై ఇలాంటి విచారణలు ఎందుకు చేయలేదని నిలదీశారట శ్రావణి. ఈ క్రమంలో విజయవాడలో యనమల రామకృష్ణుడు సమక్షంలో శింగనమల పంచాయితీ జరిగినట్టు చెబుతున్నారు. దళిత మహిళను కావడంతో అన్ని వర్గాల వారూ తనను ఇబ్బంది పెడుతున్నారని శ్రావణి ఆవేదన వ్యక్తం చేశారట. మరి.. ఈ సమస్య పరిష్కారానికి పార్టీ పెద్దలు ఏ మంత్రం వేస్తారో చూడాలి.

## ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ భవనం అదనపు నిర్మాణ పనుల కొరకు నిధులు

### మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

చొప్పదండి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఆర్ఎంపి,పిఎంపి వైద్యుల వెల్ఫేర్ అసోసియేషన్ భవనం అదనపు పనుల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు మండల ఆర్ఎంపి వైద్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ సంఘం అధ్యక్షుడు యాదగిరి సంపత్, ప్రధాన కార్యదర్శి సంకెనపల్లి రమేష్ పలువురు వైద్యులు ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ తో మాట్లాడుతూ గంగాధర మండలంలోని కురిక్యాల గ్రామంలో నిర్మిస్తున్న ఆర్ఎంపి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వ సిడిపి నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఐదు లక్షల రూపాయల నిధులతో స్లాబ్ లెవల్ వరకు భవణ నిర్మాణం నిర్మించడం జరిగిందని మిగతా ప్రహరీ గోడలు, మిగతా గోడలు, బోరు మోటార్ పంపు పదిహేను లక్షల రూపాయల నిధులను మంజూరు చేసి కురిక్యాల గ్రామ పంచాయతీ పరిధిలో భవణ నిర్మాణం చేస్తున్నాము కాబట్టి అదే గ్రామం పేరుతో ప్రొసిడింగ్ కాపీని ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నిధుల మంజూరు కొరకు సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరామ్ మధుకర్,

టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కురిక్యాల గ్రామ సర్పంచ్ నవీన్ రావు, తిరుమల్ రావు, ఆర్ఎంపి, పిఎంపీ వైద్యుల వెల్ఫేర్ అసోసియేషన్ గంగాధర మండలం అధ్యక్షులు యాదగిరి సంపత్, ప్రధాన కార్యదర్శి సంకెనపల్లి రమేష్, జాయింట్ సెక్రెటరీ గాలి దేవదాసు, ముఖ్య సలహాదారులు మారుతి, సీనియర్ వైద్యులు బుధా రపు మల్లేశం, ఎస్ ఎన్ చారి, రఘు, శ్రీనివాస్ పలువురు వైద్యులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కమలం రోడ్ మ్యాప్ కోసం... ఎదురు చూపులు

విజయవాడ, జూలై 16, ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో, అందరికంటే అధికంగా కష్టాల్లో ఉన్న నాయకుడు ఎవరంటే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అనో .. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు.. అనో .అనుకుంటే అదిపొరపాటే అవుతుందని పరిశీలకులు అంటున్నారు. ఎందుకంటే, అందరికంటే అవస్థలు పడుతోంది.. అయోమయానికి గురవుతోంది. అవమానాలను ఫేస్ చేస్తోంది ఆ ఇద్దరూ కాదు. ఆ ఇద్దరికి ఎవరి వ్యూహం వారికుంది, ఎవరి ప్రణాళికలు వారికున్నాయి. కానీ, ఒక నిర్దిష్ట వ్యూహం, ఒక ప్రణాళిక, ఒక లక్ష్యం ఏదీ స్పష్టంగా లేకుండా, అయోమయంగా దిక్కులు చూస్తున్న నాయకుడు,ఎవరైనా ఉన్నారంటే అది, జన సేన అధినేత పవన్ కళ్యాణ్ అంటున్నారు. ఏపీ రాజకీయాల్లో అందరి కంటే అధికంగా మధన పడుతున్న నాయకుకుడు పవన్ కళ్యాణ్. ఆయనకు ఏవేవో ఆలోచనలున్నాయి.కానీ,ఆ ఆలోచనల ఆచరణకు అవసరమైన ఆలంబన లేదు. పవన్ కళ్యాణ్ కు పార్టీ వుంది, కానీ పార్టీ నిర్మాణం లేదు. అయినా కూడా నటుడిగా ఆయనకున్న ఇమేజ్ కారణంగానో లేక క్యాస్ట్ బేస్ ఆధారంగానో ఆయనకు కొంత ప్రజాబలం, ఓటు బలం వుంది. అయినా, రాజకీయాల్లో మాత్రం ఆశించిన రీతిలో పవన్ ముందడుగు వేయలేక పోతున్నారు. ఆయన అడుగులు ముందుకు పడడం లేదు. అదలా ఉంచి ప్రస్తుతంలోకి వస్తే, గడచిన నాలుగైదు నెలల్లో పవన్ కళ్యాణ్ వార్తల్లో ప్రముఖంగా కనిపిస్తున్నారు.కానీ, ఆదే సమయంలో ఆయన ఇటు రాజకీయాల్లో, అటు అభిమానులు, ప్రజల్లో కూడా పలచన అవుతున్నారు. నిజానికి, సమయం సందర్భంగా లేకుండా ఆయన పొత్తుల తేనె తుట్టెను కదిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తానంటూ చాలా గంభీర ప్రకటన చేశారు. అంతే కాదు, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉంచేందుకు బీజేపీ జాతీయ నాయకత్వాన్ని ఒప్పించే బాధ్యత కూడా ఆయన ఎంతో విశ్వాసంగా భుజానికి ఎత్తు కున్నారు. అలాగే, బీజేపే జాతీయ నాయకత్వం ఇచ్చే రోడ్ మ్యాప్ కోసం ఎదురు చుస్తున్నానని మరో పొంతన లేని ప్రకటన చేశారు. అయితే, అప్పటి నుంచి ఇప్పటి వరకు, బీజేపీ జాతీయ నాయకత్వం ఆయన్ని పిలిచిందీ లేదు. మాట్లాడిందీ లేదు. ఎప్పుడో మూడు నెలల క్రితం పవన్ కళ్యాణ్ ప్రధాని మోడీ అప్పాయింట్మెంట్ కోరారు. కానీ ఇంతవరకు, ప్రధాని కార్యాలయం నుంచి జవాబు లేదు. ఒక్క ప్రధాని మోడీ మాత్రమే కాదు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సహా ఆ పార్టీ జాతీయ నాయకులు ఎవరి నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదు. బీజేపీ నాయకులు ఎవరూ పవన్ ఆశించిన రోడ్ మ్యాప్ ఊసే ఎత్తడం లేదు. అయితే రాష్ట్ర నాయకులు మాత్రం మీడియా చర్చల్లో ఇప్పటికీ, జనసేనను మిత్ర పక్షం గానే, పేర్కొంటున్నారు. ఇద్దరం కలిసి దుమ్ము దులుపుతామని గంభీర ప్రకటనలు చేస్తున్నారు. అందుకే, రాజకీయ విశ్లేశకులు ఒకరు, రాష్ట్రంలో బీజేపీకి ఎదిగే అవకాశం, ఆశ రెండూ లేవు కాబట్టి తమ లాగే, జనసేన కూడా ఎదగరాదని అనుకుంటున్నట్లుదని అన్నారు. సరగాగానే కావచ్చును ఆయన, బీజేపే ధోరణి. వెనకటికో బాల్య వితంతు బామ్మ గారు, కొత్త పెళ్లి కూతురును,నాకు లాగా వర్ధిల్లమని దీవించి నట్లుందని,అన్నారు. అదే విధంగా బీజేపీ మిత్ర పక్షం ముసుగులో జనసేన ఎదుగుదలకు అడ్డుపడుతున్నట్లు ఉందని అంటున్నారు.అదొకటి అలా ఉంటే, జాతీయ నాయకుల రాష్ట్ర పర్యటనలలో పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా అయినా పలకరించ లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాష్ట్ర పర్యటన సందర్భంగా, పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని, జన సైనికులు రోడ్డెక్కి మరీ డిమాండ్ చేశారు. ప్రదర్శనలు నిర్వహించారు. అయినా, నడ్డా ఆ డిమాండ్ ను అసలు పట్టించుకోలేదు. రాష్ట్ర పర్యటనలో ఎక్కడా నడ్డా బీజేపీ, జనసేన పొత్తు గురించి ఒక్క ముక్క మాట్లాడలేదు. అసలు పవన్ కళ్యాణ్ పేరు కూడా నడ్డా ప్రస్తావించలేదు. అలాగే, పుండు మీద కారం చల్లిన విధంగా, ఇటీవల భీమవరంలో జరిగిన అల్లూరి సీతారామరాజు శత జయంతి ఉత్సవాలలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి, చిరంజీవి సహా చాలా మందికి ఆహ్వానాలు అందాయి, కానీ పవన్ కళ్యాణ్ కు మాత్రం పిలుపు రాలేదు. అంతే కాదు, ప్రధాని మోడీ స్వయంగా చిరంజీవి దగ్గరకు వెళ్ళి, ఆలింగనం చేసుకున్నారు. ఆత్మీయంగా పలకరించారు. ఇది ఒక విధంగా పవన్ కళ్యాణ్ ను హర్ట్ చేసిందని, అంటున్నారు. పవన్ కళ్యాణ్ మరో సోదరుడు, నాగ బాబు, అల్లూరి జయంతి వేడుకల స్టేజి మీద ఒక్క చిరంజీవి తప్ప అందరు అద్భుతంగా నటించారని, ట్వీట్ చేసి, వివాదానికి తెర తీశారు. జనసేన పార్టీలో క్రియాశీలంగా ఉన్న నాగబాబు, ప్రధానిని ఉద్దేశించి చేసిన ఈ వ్యాఖ్యలు సహజంగానే, వివాదంగా మారాయి. నాగబాబు వ్యాఖ్యలను బీజేపీ సీరియస్ గా తీసుకుందని అంటున్నారు. అదలా ఉంటే, మరీ రీసెంట్ గా బీజేపీ నాయకత్వం పవన్ కళ్యాణ్ ను మరోమారు అవమానించిందని , జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్త పరుస్తున్నారు. బీజేపీ/ఎన్డీఎ రాష్ట్రపతి అభ్యర్థి ద్రౌపతి ముర్ము ఏపీ పర్యటన సందర్భంగానూ బీజేపీ నాయకులు పవన్ కళ్యాణ్ ను పట్టించుకోలేదు.ప్రాక్టికల్ గా కాకపోయినా టెక్నికల్ గా జనసేనకు ఒక ఎమ్మెల్యే ఉన్నారు. అదీ కాక పోయినా, మిత్ర పక్ష అధ్యక్షునిగా అయినా, ఆయన్ని పిలిస్తే, బీజేపీకి పోయేదేమీ లేదు. కానీ, పిలవలేదు. ఇది కూడా జనసేన అధినేత గుండెల్లో గుచ్చుకుందని, ఇలా అవమానాలు భరిస్తూ బెజేపీతో కలిసి కాపురం చేసేకంటే, వదిలేసి తమదారి తాము చుకోవడం ఉత్తమమనే ఆలోచన పవన్ కళ్యాణ్ చేస్తున్నారని అంటున్నారు. ఈ నేపధ్యంలోనే పవన్ కళ్యాణ్ తమ సన్నిహితుల వద్ద, బీజేపీకి తమ అవసరం లేదేమో, అని అన్నట్లు తెలుస్తోంది.ఈ నేపధ్యంలో పవన్ కళ్యాణ్ మరోమారు, బీజేపీతో కటీఫ్ కు రంగం సిద్దచేసుకున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. దసరా పండగ తర్వాత,అక్టోబర్ లో పవన్ కళ్యాణ్ రాష్ట్ర యాత్ర మొదలు పెట్టే ఆలోచనలో ఉన్నారు. అదే సమయానికి బీజేపీతో తెగతెంపులు చేసుకోవాలని నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. నిజానికి, పవన్ కళ్యాణ్, మార్చిలో జరిగిన జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్టీ క్యాడర్ ముందు మూడు ఆప్షన్స్ ఉంచారు. ఇక ఇప్పుడు, రాష్ట్రంలో వైసీపీ, జగన్ రెడ్డి అరాచక పాలనను అంతమొందించేందుకు, 2024 ఎన్నికలలో, తెలుగు దేశం పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే నాల్గవ ఆప్షన్ ముందుకు తెస్తున్నారని అంటున్నారు. నిజం వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించాలన్నా, జనసేన అసెంబ్లీలో అడుగు పెట్టలన్నా అది టీడీపీతో పొత్తుతో మాత్రవే సాధ్యమవుతుంది, కానీ బీజేపీతో పొత్తు వలన అయ్యే పని కాదు. అందుకే పవన్ కళ్యాణ్ అక్టోబర్ యాత్రకు ముందే, కమలానికి గుడ్ బై చెప్పి సైకిల్ తో జట్టు కటడం ఖాయమని అటు పార్టీ వర్గాలు, ఇటు రాజకీయ పరిశీలకులు కూడా భావిస్తున్నట్లు సమాచారం.


## నేడు అంతర్జాతీయ న్యాయ దినోత్సవం

అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని "అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ దినోత్సవం" అని కూడా పిలుస్తారు. దీనిని ప్రపంచ వ్యాప్తంగా జూలై 17 న జరుపుకుంటారు. దీనిని అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థకు గుర్తింపుగా జరుపుకుంటారు. నేపథ్యం: ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగకూడదన్న సూత్రము న్యాయవయ్వస్థకు పునాది. అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఏర్పాటుకు గుర్తింపు చర్యగా ప్రతిఏటా ప్రపంచవ్యాప్తంగా "జూలై 17" న అంతర్జాతీయ న్యాయదినోత్సవం జరుపుకుంటున్నారు. ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ సృష్టికి కారణమయిన ఒడంబడిక 'రోమ్ స్టాట్యు' వార్షికోత్సవము కారణముగా జూలై 17 వ తేదీని ఇంటర్నేషనల్ జస్టిస్ డే కోసం ఎంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ రోజున ఆంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ను ప్రోత్సహిస్తూ ముఖ్యంగా ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టుకు మద్దతుగా అనేక కార్యక్రమాలు చేపడతారు. చరిత్ర ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్ట్ (ఐ.సి.సి.) రోమ్ స్టాట్యు పదవ వార్షికోత్సవం సందర్భంగా 2008 లో ఇంటర్నేషనల్ జస్టిస్ డేను సెలబ్రేట్ చేశారు. ఐ.సి, సి. అసాధారణ సేవల్ని గుర్తిస్తూ మరింత ప్రశాంత ప్రపంచసృష్టికి, మరింత న్యాయానికి అనువుగా ఎల్లలులేని న్యాయాన్నీ నొక్కిచెప్పడానికి గాను ఇంటర్నేషనల్ జస్టిస్ డేని ప్రకటించారు. జూలై 17 తేదీన ఇంటర్నేషనల్ జస్టిస్ డేగా ప్రకటిస్తూ తీర్మానిస్తూ సంతకాలు చేసిన తొలి ఏకైక మేయర్ గా పోర్ట్ ల్యాండ్ మేయర్ - టామ్ పాటర్ 'నిలిచిపొయారు". ఒకరి హక్కుల్ని ఒకరం పరస్పరం కాపాడుకోలేక పోతే, మన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరం, వాటిని బహుశా ఎవరూ కాపాడలేకపోవడం సంభవించే సమయం రాగలదని నేను ప్రగాఢముగా విశ్వసించే వ్యక్తిని" అని మేయర్ టామ్పాటర్ పేర్కొనారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ సమానత్వం, సమాన న్యాయము ఉండాలని అభిప్రాయపడ్డారు. సుమారు 150 దేశాలు సభ్యులు చేరారు. అంతర్జాతీయ న్యాయానికి ఐ.సి.సి ఎంతగానో తోడ్పడుతుంది. టెర్రరిజం పెచ్చుమీరిన ఈ రోజుల్లో అన్నిదేశాలు కూడగట్టుకొని న్యాయాన్ని కాపాడెతేనే మానవ మనుగడ ప్రశాంతంగా అహింసామార్గములో పయనించడానికి వీలుపడుతుంది.

## నేడు పాఠశాలల భద్రత, ఆరోగ్య దినోత్సవం

తమిళనాడు రాష్ట్రం కుంభకోణంలో ఓ పాఠశాల లో అగ్ని ప్రమాదం సంభవించి 58 మంది విద్యార్థులు చని పోయారు. అప్పట్లో ఈ ఘట న దేశవ్యాప్తంగా అనేక విమర్శలకు తావిచ్చింది. దీంతో కేంద్ర ప్రభుత్వం మరుసటి సంవత్సరం నుంచి జూలై 17న పాఠశాలల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం నిర్వహించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈరోజున విద్యార్థులకు అప్రమత్తత, ఆరోగ్యం, మధ్యా హ్న భోజనం, పాఠశాల భవనాలపై అవగాహన కల్పిస్తారు. ఆనారోగ్యం బారిన పడకుండా విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండేలా చూసేందుకు జవహర్ బాల ఆరోగ్య రక్ష పథకం పేరుతో ఆరోగ్య భద్రత కల్పించింది. ఈ పథకం కింద పిల్లలను పాఠశాలలో వైద్యులు పరిక్షించి అవసరమైన వారికి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవడం ముఖ్య ఉద్దేశం. అనేక పాఠశాలల్లో మొక్కుబడిగా ఈ పథకం కొనసాగుతుంది. కొన్ని చోట్ల వైద్య పరీక్షలే నిర్వహించడం లేదు. అలాగే పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈవ్ టీజింగ్ గురికాకుండా చూడడమనేది పాఠశాలల బాధ్యత. కులం, మతం పరంగా వేధింపులకు గురికాకుండా చూడాలి. బడి బస్సులు భద్రమేనా?... ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి ఏటా వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నా బస్సుల విషయంలో నిబంధనలు పాటించడం లేదు. ప్రతి పాఠశాల బస్సు మే 15 లోగా ఆర్టీఓ అధికారుల దగ్గరికి తెచ్చి ఫిట్నెస్ ధ్రువపత్రం తీసుకోవాలి. బస్సు వేగంగా వెళ్లకుండా నిరోధకాలు బిగించాలి. పాఠశాలల బస్సులను గుర్తించే విధంగా పచ్చని రంగు వేయాలి. బస్సులో ప్రథమ చికిత్స పెట్టె ఉండాలి. పిల్లలను దించేందుకు ఒక సహాయకుడు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. డ్రైవర్ పేరిట ఆరోగ్యకార్డు ఉండాలి. 3 నెలలకు ఒకసారి వైద్యపరీక్షలు చేయించి అందులో రాయాలి. వాహనం నడిపే డ్రైవ ర్కు ఐదేళ్ల అనుభవం ఉండాలి. కిటికిల చుట్టూ గ్రిల్ ఉండాలి.

# తెనాలిలో త్రిముఖ పోరు



గుంటూరు, జూలై 16, త్రిముఖ పోరుపై అప్పుడే రాజకీయ చర్చలు జోరందుకున్నాయా.. ఈ సారైనా గెలిచి తీరాలని గ్లాస్ పార్టీ నెంబర్ టూ అప్పుడే అన్నీ సెట్ చేసుకుంటున్నారా.. మాటల తూటాలు పేల్చుతున్నారా.. నాది తెనాలే..మీది తెనాలేనా అని సారు ఎలెక్షన్ జోష్ మీదున్నారు 2024లో జరగబోయే పొలిటికల్ ఫైట్కు ఆంధ్రా ప్యారిస్ అప్పుడే రెడీ అయ్యిందా.. ట్రై యాంగిల్ ఫైట్ కోసం తెనాలి హీటెక్కుతోందా.. త్రిముఖ పోరుపై అప్పుడే రాజకీయ చర్చలు జోరందుకున్నాయా.. ఈ సారైనా గెలిచి తీరాలని గ్లాస్ పార్టీ నెంబర్ టూ అప్పుడే అన్నీ సెట్ చేసుకుంటున్నారా.. మాటల తూటాలు పేల్చుతున్నారా.. నాది తెనాలే.. గుంటూరు జిల్లాలో మోస్ట్ పాపులర్ సెగ్మెంట్ తెనాలి.. బాపట్ల జిల్లా కావడంతో.. తెనాలి గుంటూరు జిల్లాలో చేరింది. ఎంతోమంది ఉద్ధండులు పోటీ చేసిన నియోజకవర్గం తెనాలి. నాదెండ్ల భాస్కర్రావు, కొణిజేటి రోశయ్య, అన్నాబత్తుని సత్యనారాయణ, ఆలపాటి వెంకట్రామయ్య వంటి మహామహులు తెనాలి వీరులే.. ఇక్కడి నుంచే ప్రస్తుతం జనసేనలో నెంబర్టూ గా చెప్పుకునే నాదెండ్ల మనోహర్ ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి రెండుసార్లు పోటీ చేసి గెలిచారు. రాష్ట్ర విభజనతో 2014లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు.ఆ తర్వాత జనసేనలో చేరిన నాదెండ్ల 2019లో.. గ్లాస్పార్టీ నుంచి నిలబడినా మూడోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో వైసిపి నుంచి పోటీ చేసిన అన్నాబత్తుని శివకుమార్ విజయం సాధించారు. టిడిపి నుంచి ఆలపాటి రాజా కూడా బరిలో దిగారు. దీంతో..త్రిముఖ పోటీ తప్పలేదు.రాబోయే ఎన్నికల్లో నాదెండ్ల మరోచోట పోటీ చేస్తారని మొదట్లో వినిపించినా..ఇప్పుడు మాత్రం నాది తెనాలీ..మీరే వేరే చూసుకోండని క్లారిటీ ఇచ్చారు. సో..మళ్లీ ఆ ముగ్గురే బరిలో దిగబోతున్నారు. అంటే మళ్లీ ట్రై యాంగిల్ ఫైట్ తప్పదు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి స్పీకర్గా పని చేసిన నాదెండ్ల.. తన అడ్డాలో అభివృద్ధి పనులు చేసి మైలేజ్ తెచ్చుకున్నారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత గెలవకపోయినా.. ప్రస్తుతం మాత్రం జనసేనలో నాదెండ్లే నెంబర్ టూ అని జోరుగా వినిపిస్తోంది. సో తెనాలి నుంచే పోటీ చేయాలని..అప్పుడే కార్యకర్తలతో టచ్లోకి వెళ్లారట.మరోవైపు వైసీపీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ కూడా నీది తెనాలే నాది తెనాలే అంటున్నారు. నియోజకవర్గంలో పట్టు సాధించారనే టాక్ వినిపిస్తోంది. పార్టీలో బలమైన ద్వితీయ శ్రేణి నాయకులు లేకపోవడంతో..ఈ సారి కూడా వైసిపి నుంచి ఆయనే తలపడటం ఖాయంగా కనిపిస్తోంది. టిడిపి నుంచి ఆలపాటి రాజానే ఉంటారని లోకల్ కేడర్ ఒపీనియన్.నియోజకవర్గంలో నాదెంట్లకు సౌమ్యుడనే పేరుంది. పలుసార్లు అన్నాబత్తుని..ఆలపాటి అనుచరులు గొడవలకు దిగడం.. తెనాలిలో రచ్చరేపింది. రాళ్లు రువ్వుకోవడం, ఫ్లెక్సీలు చించడం.. పరస్పర ఘాటైన విమర్శలు చేసుకోవడం ఓటర్లకు రుచించడం లేదు. ఎందుకంటే..ఇక్కడ ఇలాంటి ఘటనలు మునుపెన్నడూ జరగలేదు. సో..ఎటు చూసినా ఈసారి నాదెండ్లకే జనం జై కొడతారని జనసైనికుల టాక్.. ఏదేమైనా ఈ సారి మాత్రం ఆంధ్ర ప్యారిస్లో త్రిశూల వ్యూహం ఎవరు పాటిస్తారో..వాళ్లదే ఈ త్రిముఖ పోటీలో గెలుపన్నది కాదనలేని సత్యం.

## కృష్ణమ్మలో సంగమేశ్వరుడు



కర్నూలు, జూలై 16, అపురూప దృశ్యం.. ఆధ్యాత్మిక పరవశం.. పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ సంగమేశ్వర శివయ్యను తాకింది. ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లాలోని సంగమేశ్వర ఆలయ గర్భాలయంలోని వేపదారు శివలింగాన్ని కృష్ణా జలాలు తాకాయి. దీంతో ఆలయ పూజారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణా నదికి చీర సారె సమర్పించి, మంగళ హారతి ఇచ్చారు. గర్భాలయంలోని వేపదారు శివలింగానికి ఈ సంవత్సరం చివరి పూజలు నిర్వహించారు. ప్రవాహం ఇలాగే కొనసాగితే మరో వారం రోజుల్లో గుడి పూర్తిగా కృష్ణమ్మ ఒడిలోకి చేరనుంది. మళ్లీ స్వామివారి దర్శనం కోసం 8 నెలల ఆగాల్సిందేనని ప్రధాన పూజారి తెలిపారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు, వరద నీటితో కృష్ణా నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. సంగమేశ్వర ఆలయానికి కృష్ణా జలాలు చుట్టు ముట్టాయి. దీంతో సంగమతీరం సంద్రాన్ని తలపిస్తోంది. సంగమేశ్వరుడు గంగమ్మ ఒడిలోకి జారుకుంటున్న అపురూప దృశ్యం కనులవిందు చేస్తోంది.ప్రపంచంలో 7 నదులు ఒకేచోట కలిసే ఏకైక ప్రదేశం సంగమేశ్వరం. ఈ నదులన్నీ కలసి జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని తాకుతూ.. చివరికి సముద్రంలో కలసిపోతాయి. గతేడాది కూడా జులై నెలలోనే గర్భాలయంలోకి నీరు ప్రవేశించింది. తొలి ఏకాదశి పూజల అనంతరం స్వామి వారికి ఈ సంవత్సరం చివరి పూజలు జరిపించారు అలయ అర్చకులు. ఈ ఆలయం ఎక్కువ రోజులు శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో మునిగివుంటుంది.వేల సంవత్సరాల క్రితం సంగమేశ్వరాలయంలో ప్రతిష్టించిన వేపలింగాన్ని భీముడు ప్రతిష్టించాడని పురాణాలు చెబుతున్నాయి. వేపదారు శివలింగం ఇప్పటికీ చెక్కుచెదరకపోవడం భక్తులను ఆశ్చర్యపరుస్తోంది. సంగమ తీరంలో గంట గంటకూ వరద ఉధృతి పెరుగుతోంది. దీంతో ఆలయం నీట మునిగిన అపురూప దృశ్యం తిలకించేందుకు చుట్టుపక్కల పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.

## వైకాపా, టిడిపిల సామాజిక కోణం హాస్యాస్పదం

కడప తెలుగు దేశం పార్టీ, అధికార వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లు సామాజిక కోణం గురించి మాట్లాడడం హాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్ అన్నారు శనివారం నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పతి అభ్యర్థి గిరిజనురాలు కాబట్టి మద్దతు ఇస్తున్నాము అని చెప్పడం కేవలం సాకు మాత్రమే అన్నారుతాటి చెట్టు ఎందుకు ఎక్కావు అంటే కల్లు కోసం కాదు, దూడ గడ్డి కోసం అన్నట్లు ఆరెండు పార్టీల వైఖరి వుందని ఎద్దేవా చేశారు2012 లో జరిగిన 14 వ రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రణబ్ ముఖర్జీ, పి ఏ సంగ్మా ల మధ్య పోటీ జరిగిందిసంగ్మా మేఘాలయ కు చెందిన గిరిజనుడు ఆ ఎన్నికల్లో గిరిజనుడు అయిన సంగ్మా కు కాకుండా ప్రణబ్ ముఖర్జీ కీ జగన్ మద్దతు ఎలా ఇచ్చాడని ప్రశ్నించారుగిరిజనుడు అయిన సంగ్మా కు మద్దతు ఇవ్వకుండా టిడిపి ఎన్నికలను భహిష్కరించిందిఆనాడు ఈ రెండు పార్టీలకు సామాజిక న్యాయం కనపడలేదా అన్నారుప్రత్యేక హోదా కోసం చంద్రబాబు చేసిన ధర్మ పోరాటం ఏమైంది?కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తా అన్న జగన్ గర్జనలు ఏమయ్యాయన్నారు ?ఈ రెండు పార్టీలు స్వార్ధ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను బిజెపి కి తాకట్టు పెట్టాయని విమర్శించారు రాష్ట్రానికి నెంబర్ వన్ ద్రోహి బిజెపికి ఎలా మద్దతు ఇస్తారని ప్రశ్నించారు మతోన్మాద బిజెపి కి మద్దతు ఇస్తున్న వైకాపా,టిడిపిలు ద్రోహులుగా మారాయన్నారు బిజెపి, వైకాపా, టిడిపి లను రాష్ట్ర పొ లి మెర్ల పొలిమేరల నుండి తరిమి కొడితే తప్ప రాష్ట్రం బాగు పడదు అన్నారు .ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కొప్పురపు శ్రీనివాసులు బీసీ సెల్ నాయకులు. అలెక్స సురేష్. తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 20 రామాయపట్నం పోర్టు పనులకు శంకుస్థాపన

నెల్లూరు రామాయపట్నం పోర్టు నిర్మాణానికి ఈ నెల 20 వ తేదీన శంకుస్థాపన చేపట్టేందుకు రంగం సిద్ధమైంది. ఈ పనులను ప్రారంభించేందుకు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి బుధవారం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ విషయాలను శనివారం ఉదయం నెల్లూరు జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్బాబు మీడియాకు తెలిపారు. సీఎం జగన్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సీఎం జగన్ పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రామాయపట్నం పోర్ట్కు శంకుస్థాపన తర్వాత.. ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని కలెక్టర్ చెప్పారు. రామాయపట్నం ఓడరేవు నిర్మాణంపై దశాబ్దాలుగా ప్రకటనలు వెలువడుతూనే ఉన్నాయి. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మేజర్ పోర్టు ఏపీకి రావాలి. అయితే, రాజకీయ నేతల్లో సరైన సంకల్పం లేకపోవడం వల్ల ఈ ప్రదపాదన అటకెక్కింది. అయితే, 2019లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్నికలు రావడం, వైసీపీ ప్రభుత్వం ఏర్పడటం జరిగిపోవడంతో ఓడరేవు నిర్మాణం పనులు నిలిచిపోయాయి. అయితే, రామాయపట్నం ఓడరేవును దశలవారీగా అభివృద్ధి చేసేందుకు రెండేండ్ల క్రితం ఏపీ మంత్రిమండలి ఆమోదించి.. ఆ మేరకు బడ్జెట్లో దాదాపు రూ.3 వేల కోట్లు కేటాయించారు. రెండు సంస్థలు సంయుక్తంగా రూ.2,650 కోట్లకు దక్కించుకున్నాయి. గత ఏడాది ఫిబ్రవరి, మార్చిలో శంకుస్థాపన చేస్తారని ప్రచారం జరిగినా.. ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎట్టకేలకు ఈ నెల 20 న శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ నెల్లూరు పర్యటన ఖరారైంది. బహిరంగ సభ వేదికకు సమీపంలోనే హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శాంతిభద్రతలను పరిరక్షించాలని, ప్రొటోకాల్ పాటించాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సీఎం పర్యటన నిమిత్తం అధికారులకు విధులు కేటాయించామని, కావలి, కందుకూరు ప్రాంతాల్లో వీఐపీ, వీవీఐపీలకు బస ఏర్పాటు చేయాలని, ప్రామాణిక విధానాలు పాటించాలని కలెక్టర్ కోరారు. బహిరంగ సభా స్థలిలో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు సమాచార సాంకేతిక శాఖ చర్యలు తీసుకోవాలని, రానున్న రామాయపట్నం ఓడరేవు ద్వారా స్థానికులకు ఆదాయం, ఉపాధి కల్పించేందుకు మరిన్ని పరిశ్రమలు ఏర్పడతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జాతీయ రహదారిపై తప్పిన పెను ప్రమాదం

నెల్లూరు నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం వీరేపల్లి జాతీయ రహదారిపై పెను ప్రమాదం తప్పింది. లారీని తప్పించబోయిన కారు కల్వర్టును ఢీ కొట్టి పంట కాలువలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఏడు మంది వ్యక్తులు వున్నారు. ఇద్దరు పరిస్థితి విషమం గా వుంది. ఐదు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో నలుగురు మహిళలు,ఇద్దరు చిన్నారులున్నారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని రాజమండ్రి వెళ్తుండగా ఘటన చోటుచేసుకుంది. పోలీసులు క్షతగాత్రులను కావలి ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.

### వరద బాధిత కుటుంబాలు పునరావాస కేంద్రాలకు రావాలి

-- ఎస్సై శివ ప్రసాద్

కోనసీమ జిల్లా ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామాన్ని అఖండ గోదావరి నీరు అంతకంతకు చుట్టి ముట్టడంతో ప్రజలను పునరావాస కేంద్రాలకు రావాలంటూ ఎస్సై హెచ్చరించారు. దీంతో శనివారం ఉదయం నుండి గ్రామ ప్రజలు పునరావాస కేంద్రాలకు వచ్చేందుకు సిద్ధమవడంతో వారిని తన సిబ్బందితో పవర్ బోట్లు ఎక్కించి చెముడులంక కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.

## రేపు తిరుమల శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం

తిరుమల శ్రీవారి ఆలయంలో రేపు సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం ఘనంగా జరుగనున్నది. సాధారణంగా ప్రతి ఏటా సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అయితే, సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు వచ్చింది. పూర్వం మహంతులు దేవస్థాన పరిపాలనను స్వీకరించిన రోజు అయిన ఈ ఆణివార ఆస్థానం పర్వదినం నాటి నుంచి టీటీడీ వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పడిన తర్వాత వార్షిక బడ్జెట్ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు. ఈ ఉత్సవం రోజున ఉదయం బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయ దేవేరులతో శ్రీ మలయప్ప స్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేస్తారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీ విష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేస్తారు. ఈ ఉత్సవమూర్తులతో పాటు ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదిస్తారు. ఆణివార ఆస్థానం సందర్భంగా

### శ్రీ బాలాజీ జిల్లా

సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లకీపై తిరుమల పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు కనువిందు చేస్తారు. ఆణివార ఆస్థానం కారణంగా ఆదివారం నాడు కల్యాణోత్సవం, ఊంజల్సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.ఆగస్టు 5న తిరుచానూరులో వరలక్ష్మి వ్రతంతిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 5న శుక్రవారం వరలక్ష్మి వ్రతం జరుగనున్నది. తిరుచానూరులోని ఆస్థాన మండపంలో శుక్రవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు వరలక్ష్మీవ్రతం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆలయ మాడ వీధులలో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఇందుకోసం రూ.1,001/- చెల్లించి భక్తులు టికెట్ కొనుగోలు చేయవచ్చు. ఒక టికెట్పై ఇద్దరు గృహస్తులను అనుమతిస్తారు. వరలక్ష్మి వ్రతం కారణంగా అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, సహస్రదీపాలంకరణ సేవ, బ్రేక్ దర్శనాన్ని టీటీడీ రద్దు చేసింది. ఈ వ్రతం టికెట్లను త్వరలో ఆన్లైన్, ఆఫ్లైన్లో కేటాయించనున్నారు.

# తుంగభద్ర నది తీర ప్రాంతా ప్రజలు అప్రమత్తంగా ఉండండి

:కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు



మంత్రాలయం 16 : మంత్రాలయం సమీపంలోని తుంగభద్ర నది తీరా ప్రాంతాన్ని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పరిశీలించారు. నదీ తీర ప్రాంతానికి ప్రజలు ఎవరు రాకుండా చూడాలని రెవిన్యూ పోలీస్ అధికారులను ఆదేశించారు.శనివారం మంత్రాలయ మండల కేంద్రంలో ఉ ధృతంగా ప్రవహిస్తున్న తుంగభద్ర నదిని కలెక్టర్ మరియు ఆదోని ఆర్డీఓ జి.రామకృష్ణా రెడ్డి లతో కలిసి పరిశీలించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రాలయం సమీపంలో తుంగభద్ర నది ఉధృతంగా ప్రవహిస్తోందని, ఈ లాంటి సమయంలో ప్రజలు ఎవరు కూడా నదిలో స్నానం చేయడానికి వెళ్లరాదని నది ఉద్ధృతంగా ప్రమాదపు అంచుల్లో ఉ ందని రెవిన్యూ సిబ్బంది, పోలీసు వారు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు సంబంధిత అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దేవాలయం పక్కన ఉన్న తుంగభద్ర విఐపి ఘాట్ ను, గణేష్ ఘాట్ ను పరిశీలించారు, నదీతీర పరిసర ప్రాంతాలన్నీ పరిశు భ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ఇరిగేషన్ వారు నదీ ఫ్లోయింగ్ ను గమనిస్తూ ఉండాలని నది పరవళ్లు తొక్కుతుందని గంట గంటకు క్రమంగా నీటి ప్రవాహం పెరిగితే అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. విపత్కర పరిస్థితిలో ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, వైద్యశాఖ, విద్యుత్ మొదలగు శాఖ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. తీరం వెంట అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. తుంగభద్ర నది ప్రమాదకర స్థాయిలో ప్రవహించుతే హెచ్చరికలు జారీ చేసి తీరం వెంట వాలంటీర్లు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందిని నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓను ఆదేశించారు. అనంతరం రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారుఈ కార్యక్రమానికి తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఇరిగేషన్ ఈఈ శైలేంద్ర కుమార్, పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కె. నాగాలాపురం పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్,

కర్నూలు( జులై 16, కర్నూలు జిల్లా కె నాగాలాపురం పోలీసు స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఐపియస్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు ను త్వరగా పూర్తి చేయాలన్నారు. కేసులలో సీజ్ చేసిన వాహనాలను త్వరగా డిస్పోజ్ చేయాలన్నారు. కేసుల వివరాలను, సిబ్బంది పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. క్రైమ్ రేట్ ను తగ్గించేందుకు బాగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. సిసిటిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు కేసుల వివరాలను అప్ డేట్ చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, కె నాగలాపురం పోలీసు స్టేషన్ ఎఎస్సై సుభాన్, హెడ్ కానిస్టేబుల్ ఖాన్ ఉ న్నారు.

# కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేస్తా -: మూలింటి మారెప్ప



కర్నూలు ) జూలై 16 -: కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం తనవంతు కృషి చేస్తానని , కన్నతల్లి రుణం తీర్చుకుంటానని మాజీ మంత్రి మూలింటి మారెప్ప తెలిపారు. శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కు మూలింటి మారెప్ప వచ్చారు . ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులుగా సుధాకర్ బాబు ను అయిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేయూత ఇవ్వాలని లేనిపక్షంలో ప్రజలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాలకు అతీతంగా అందరిని గౌరవిస్తూ అట్టడుగు వర్గాలకు సమన్యాయం కల్పిస్తుందని ఆయన తెలిపారు . రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉ ందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతూ ప్రజలపై భారం వేస్తూ ప్రజల జీవితాలతో ఆటలాడటం మానుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కేసిందని ప్రజలు ప్రజా ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు .భారతదేశంలో వివిధ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వాలను పడగొట్టి అధికారమే ధ్యేయంగా బిజెపి వ్యవహరించడం సబబు కాదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కూడా మాట్లాడే స్వేచ్ఛ లేకుండా ఉద్యమాలను అణిచివేయడం పూనుకోవడం మానుకోవాలన్నారు. పలు కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటుకు చేసి నిధులు లేకుండా నిర్వీర్యం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి ప్రభుత్వాలు తన జీవితములో చూడలేదని ఆయన తెలిపారు .ప్రత్యేక హోదా పేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసిన బిజెపిని కేంద్రానికి మద్దతు ఇచ్చే జగన్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్యపన్నుల శాఖలో బదిలీలపై ఆందోళన

అమరావతి,జూలై16(): వాణిజ్య పన్నులశాఖ పునర్ వ్యవస్థీకరణకు ప్రభుత్వం నడుంబిగించడం తో ఉద్యోగుల్లో ఆందోళన కొనసాగుతోంది. లన . వ్యవస్థీకరణ పక్రియలో భాగంగా అధికారాలను కేంద్రీకృతం చేయనుంది. నూతనంగా ఏర్పాటైన కొత్త జిల్లాల నేపథ్యంలో ప్రాంతీయ కార్యాలయాలు (రీజనల్ కార్యాలయాలు) ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది. నూతనంగా రీజనల్ కార్యాలయాలు విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పునర్ వ్యవస్థీకరణ పేరుతో తమ అధికారాలను ప్రాంతీయ కార్యాలయాలకు బదిలీ చేసే ఆలోచనను ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. పాలనా పరంగా రీజనల్ కార్యాలయాలు సౌలభ్యంగా ఉంటుందని ప్రభుత్వం పేర్కొంటోంది.బదిలీ అంశం వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు ఆఫీసు టు ఆఫీసు విధానంలో బదిలీల పక్రియ కొనసాగుతుండగా, తాజాగా ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనల ప్రకారం స్టేషన్ టు స్టేషన్ విధానంలో బదిలీలు జరగనున్నాయి. ఈ ప్రకియ కూడా పాత రెవెన్యూ డివిజన్ పరిధులను ప్రామాణికంగా తీసుకోవడం, గతంలో పనిచేసిన స్టేషన్లో ఇప్పుడు తిరిగి పనిచేయడానికి వీలు లేకుండా నిబంధనలు

## నల్లబ్యాడ్జీలతో కొనసాగిన నిరసనలు 22న విజయవాడ కమిషన్ కార్యాలయం ఎదుట ధర్నా

సడలించడంతో ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. స్టేషన్ టు స్టేషన్ బదిలీల అంశాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని, లేని పక్షంలో తీవ్రంగా నష్టపోతామని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పునర్ వ్యవస్థీకరణ, స్టేషన్ టు స్టేషన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ దశల వారీ ఆందోళనలు చేపట్టారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ కమర్షియల్ ట్యాక్స్ అసోసియేషన్ షెడ్యూల్ను ప్రకటించింది. ఈ నెల 13న ఉద్యోగులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కాగా, 14 నుంచి 18 వరకు కార్యాలయాల ముందు మధ్యాహ్న భోజన విరామ సమయాల్లో ధర్నా చేయాలని నిర్ణయించారు. 19, 20 తేదీల్లో డివిజన్ కార్యాలయాల ఎదుట ఉదయం నుంచి సాయంత్రం వరకు ధర్నాలు, 22న విజయవాడలోని కమిషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలని అసోసియేషన్ నిర్ణయించింది. వాఖ ప్రక్షాళనలో భాగంగా విజయవాడలో ఉన్న రెండు డిసి కార్యాలయాల్లో ఒకటి కృష్ణా జిల్లాకు వెళ్లనుంది.

## ఈ నెల 18 వ తేదీ "స్పందన" కార్యక్రమం

జిల్లా కేంద్రంలోని సునయన ఆడిటోరియంలో, డివిజన్,మండల, మునిసిపల్ కార్యాలయాల్లో ప్రజల నుండి వినతుల స్వీకరణ-:కర్నూలు జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వర రావు

కర్నూలు , జూలై 16-:ఈ నెల 18 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో "స్పందన" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని కర్నూలు జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు×జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా యథాతథంగా స్పందన కార్యక్రమం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు



# ప్రమోషన్స్ పై కాస్త దృష్టి పెట్టండయ్యా..!



ఓటీటీలకు అలవాటు పడిపోయి థియేటర్లకు జనాలను రప్పించడం అనేది ఈరోజుల్లో మేకర్స్ పెద్ద టాస్క్ గా మారింది. దీని కోసం ఇంతక ముందు కంటే ఎక్కువగా పబ్లిసిటీ చేయాల్సి వస్తోంది. ఒకప్పుడు ఆడియో ఫంక్షన్ చేసి.. టీవీ యాడ్స్ ఇచ్చి పేపర్ ప్రకటనలు ఇస్తే సరిపోయేది. కానీ ఇప్పుడు అలా కాదు.ఎలాంటి సినిమా అయినా రిలీజ్ వరకూ ఆఫ్ లైన్ మరియు ఆన్ లైన్ లో సందడి చేస్తూనే ఉండాలి. ఫస్ట్ లుక్ - టీజర్ - ట్రైలర్ - సాంగ్స్ - మేకింగ్ వీడియోలు.. అంటూ రెగ్యులర్ అప్డేట్స్ తో సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉంటేనే ఆడియన్స్ దృష్టిని ఆకర్షించగలరు. అలా చేస్తేనే జనాలు థియేటర్ల వరకూ వస్తున్నారు.ఆర్.ఆర్.ఆర్ వంటి భారీ చిత్రాన్ని తెరకెక్కించిన ఎస్ఎస్ రాజమౌళి.. ఎన్టీఆర్ - రామ్ చరణ్ తో కలిసి దానికి తగ్గట్టుగానే ప్రమోషన్స్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలు చుట్టి రావడమే కాదు.. ఓవర్ సీస్ లోనూ ప్రమోట్ చేశారు. 'విక్రమ్' సినిమా కోసం ఈ వయసులోనూ విశ్వ నటుడు కమల్ హాసన్ ఓ రేంజ్ లో ప్రమోషన్స్ చేశారు.'కేజీఎఫ్ 2' కోసం చిత్ర బృందం ఎంతగా ప్రచార కార్యక్రమాలు చేశారో చూశాం. 'మేజర్' సినిమాని హీరో అడివి శేష్ మరియు నిర్మాత మహేష్ బాబు కలిసి ప్రచారంతోనే జనాల్లోకి తీసుకెళ్లగలిగారు. 'చార్లీ 777' కోసం ఒక డాగ్ ని తీసుకెళ్లి ప్రమోట్ చేశారు. ఇంతలా పబ్లిసిటీ చేశారు కాబట్టే ఆ సినిమాలు జనాల దృష్టిని ఆకర్షించగలిగాయి.పెద్దగా ప్రమోషన్స్ చేయని చిత్రాలను ప్రేక్షకులు కూడా అలానే లైట్ తీసుకున్నారనేది ఇటీవల కొన్ని సినిమాల ఓపెనింగ్స్ ని బట్టి అర్థమవుతుంది. అందుకే ఈ విషయాన్ని గ్రహించిన కొందరు.. నెల రోజుల ముందు నుంచే తమ చిత్రాన్ని ప్రమోట్ చేయడం మొదలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో పెద్దగా ప్రచారం చేయని ఫిలిం మేకర్స్ ను.. ఆ హీరో అభిమానులు నిలదీస్తున్నారు.యువసామ్రాట్ నాగచైతన్య నటించిన 'థాంక్యూ' ప్రమోషన్స్ దూకుడుగా లేవని నిర్మాత దిల్ రాజు ని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో అక్కినేని అభిమానులు ప్రశ్నించారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్నా స్పీడ్ పెంచడం లేదని నిలదీసారు. ఈ సినిమాకు కథ-మాటలు అందించిన బీవీఎస్ రవి ఈ విషయాన్ని వేదికపై ప్రస్తావించారంటే అర్థం చేసుకోవచ్చు.'థాంక్యూ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో రైటర్ రవి మాట్లాడుతూ.. "రాజు గారు తక్కువ మాట్లాడు.. తక్కువ మాట్లాడు అంటున్నారు. అసలే మీరంతా పబ్లిసిటీ తక్కువగా ఉందని గొడవ చేస్తున్నారు. ఇక్కడ కూడా తక్కువ మాట్లాడటం కరెక్టా?" అని ఫ్యాన్స్ ను ఉ ద్దేశిస్తూ మాట్లాడారు."అసలు ఈ సినిమాకు పబ్లిసిటీ ఉందా? ఈ సినిమాకు పబ్లిసిటీ లేదనే విషయాన్నే పబ్లిసిటీ చేయండి. అప్పుడైనా సినిమాకు వస్తుంది" అని రవి పేర్కొన్నారు. దీంతో దిల్ రాజు మైక్ అందుకుని 'రవీ.. మన సినిమా చాలా పాజిటివ్. నెగెటివ్ వైబ్స్ ఎందుకు?' అని అన్నాడు. 'నాగార్జున ఫ్యాన్స్ అంటేనే పాజిటివ్ సర్ అని రవి సమాధానమిచ్చారు.ఏదైతేనేం ప్రమోషన్స్ లేవని సోషల్ మీడియాలో గోల చేస్తున్న అక్కినేని ఫ్యాన్స్.. ఈ విషయం మీద దిల్ రాజు ని నిలదీశారు. దీంతో పబ్లిసిటీ కోసం ఏమేం ప్లాన్ చేశారో చెప్పి వారిలో ఉత్సాహం తీసుకొచ్చారు స్టార్ ప్రొడ్యూసర్.

# 'జవాన్' లో ఇలయ దళపతి..అట్లీ ఇంట్రెస్ట్ తోనేనా?

బాద్ షా షారుక్ ఖాన్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో 'జవాన్' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. భారీ యాక్షన్ థ్రిల్లర్ గా అట్లీ మార్క్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన షారుక్ యాక్షన్ పోస్టర్ తోనే 'జవాన్' ఎంత పవర్ ఫుల్ గా ఉంటారో? రివీల్ అయింది. ఒక్క పోస్టర్ తోనే సినిమాపై అంచనాలు అమాంతం పెంచేసారు.ఇక టీజర్..ట్రైలర్ రిలీజ్ అయితే అంచనాలు పీక్స్ కి చేరడం ఖాయం. తాజాగా సినిమాకి




సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి వెలుగులోకి వస్తోంది. టీజర్..ట్రైలర్ కి మించి బజ్ ని తీసుకొచ్చే ఇంట్రెస్టింగ్ న్యూస్ అది. 'జవాన్' లో ఇలయ దళపతి విజయ్ ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నట్లు లీకులందుతున్నాయి. అట్లీ కోరిక మేరకు సహా షారుక్ స్వయంగా కోరడంతో విజయ్ కాదనలేక పోయాడని సమాచారం.పాత్ర ఎలా ఉ ంటుందన్నది? ఇంకా బయటకు రాలేదు గానీ విజయ్ ఎంట్రీతో సినిమా రేంజ్ అంతకంతకు పెరిగిపోవడం ఖాయం. ఇదే నిజమైతే సౌత్ మార్కెట్ ని దృష్టిలో పెట్టుకునే అట్లీ విజయ్ ని రంగంలోకి దించుతున్నట్లు భావించాలేమో. ఇప్పటికే సినిమాలో సౌత్ స్టార్ హీరోయిన్ నయనతారని ఎంపిక చేసుకున్నారు. తొలిసారి నయన్ షారుక్ తో రొమాన్స్ చేస్తుంది.బాలీవుడ్ సినిమా అయినా 'జవాన్' పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సౌత్ మార్కెట్ లో బిజినెస్ పరంగా హైలో ఉండేలా సౌత్ స్టార్లని దించుతున్నట్లు తెలుస్తోంది. గతంలో 'చెన్నై ఎక్స్ ప్రెస్' లో షారుక్ రజనీకాంత్ ఇమేజ్ ని తెలివిగా ఎన్ క్యాష్ చేసుకున్న సంగతి తెలిసిందే. రజనీ మ్యాన రిజాన్ని షారుక్ ఇమిటేట్ చేసి పాన్ ఇండియా వైడ్ కలెక్షన్లు కొల్లగొట్టారు.సరిగ్గా ఇప్పుడు 'జవాన్' కోసం ఏకంగా విజయ్ కి ఓ చిన్న పాత్రనే క్రియేట్ చేసి బరిలోకి దించుతున్నారుట. ఇప్పటికే విజయ్ టాలీవుడ్ లో కూడా లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహిస్తోన్న సినిమాతో విజయ్ తెలుగు అభిమానుల్ని పలకరించబోతున్నాడు.ఇలా అన్ని రకాలుగా ఆలోచించుకనే అట్లీ తెలివైన నిర్ణయాలతో సౌత్ స్టార్లని టార్గట్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. తెలుగు సినిమా పాన్ ఇండియా వైడ్ ఫేమస్ అవ్వడంతో బాలీవుడ్ స్టార్లు టాలీవుడ్ పై ఫోకస్ పెడుతోన్న సంగతి తెలిసిందే.

# దీపికా పదుకొనె పోలికతో మరో బ్యూటీ

ఈ ప్రపంచంలో వ్యక్తిని పోలిన మరొక వ్యక్తి ఎవరో ఒకరు ఉంటారు అని అనేక సందర్భాల్లో రుజువు అయింది. ఇక పాత శాస్త్రం ప్రకారం మనిషిని పోలిన మనుషులు ఈ వరల్డ్ లో ఏడు మంది ఉంటారు అని కూడా అంటుంటారు.అయితే అందులో సినీ తారల తరహాలో మరొకరు ఉండడం అంటే కాస్త ఆశ్చర్యంగా ఉంటుంది. అలాంటి ఆశ్చర్యకరమైన సెలబ్రిటీలు మన ఇండియాలో చాలామంది ఉన్నారు. చలనచిత్ర పరిశ్రమలో అయితే చాలా సాధారణం.సల్మాన్



ఖాన్ స్నేహ ఉల్లాల్ జరీన్ ఖాన్ ఐశ్వర్య రాయ్ అలాగే కత్రినా కైఫ్ ఇలా అందరి స్టార్స్ తరహాలో మరొకరు ఉన్నారు. అలాంటి వారికి సోషల్ మీడియాలో చాలమంచి రెస్పాన్స్ అయితే వస్తుంటుంది. కొన్ని కోణాల నుండి అయితే బిగ్ బాస్ బ్యూటీ ఆశు రెడ్డి కూడా సమంతను పోలి ఉంటుంది. ఆమె ఎక్కువ సమయం సమంత డైలాగ్లతో టిక్టాక్ ద్వారా చాలా డబ్బు సంపాదించింది.అలాగే స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెతో మంచి పోలిక ఉ న్న మరో బెంగాలీ అమ్మాయి ఫొటో కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.రిజుతా ఘోష్ దేబ్ అనే ఆ అందమైన సుందరి ఇటీవల సోషల్ మీడియా ప్రపంచంలో కొన్ని ఫొటోలు అప్లోడ్ చేయడంతో అందరూ షాక్ అయ్యారు. ఆ ఫొటోలలో ఆమె దీపిక యొక్క కొన్ని ఐకానిక్ స్టిల్స్ ను అదే తరహాలో అనుకరించడంతో ప్రస్తుతం ఆ చిత్రాలు ఇన్స్టాగ్రామ్లో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆమె కేవలం కళ్లను చూపిస్తూ చేతులతో నోటిని కప్పుకున్న ఫొటోలు అయితే దీపికా పిక్ అనుకునేలా అందరినీ మాయ చేస్తున్నాయి. హెయిర్ స్టైల్ ముఖ లక్షణాలు కాకుండా ఆమె కటౌట్ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉన్నప్పటికీ దీపికా పదుకొణెకి జిరాక్స్ కాపీలా ఉంది. ఇక రిజుతా జర్మనీలోని మ్యూనిచ్లో చదువుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ఉద్యోగం చేస్తోందట. కొంతమంది సన్నిహితుల సలహాలతో ఆమె ఈ విధంగా ఫొటో షూట్స్ నిర్వహించి వైరల్ అయ్యేలా చేసినట్లు తెలుస్తోంది.

# తన ఫామ్పై వస్తున్న విమర్శలకు అదిరిపోయే రిప్లై ఇచ్చిన కోహ్లి




కెరీర్లో దుర్భర దశను ఎదుర్కొంటున్న టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి.. తన ఫామ్పై వస్తున్న విమర్శలకు అదిరిపోయే రేంజ్లో కౌంటరిచ్చాడు. తనపై అవాక్కులు చవాక్కులు పేలే వాళ్లకి రన్ మెషీన్ తనదైన స్టైల్లో సమాధానం చెప్పాడు. ?డార్లింగ్.. నేను కింద పడితే ఏంటి.. నువ్వు పైకి ఎగిరితే ఏంటి..? అంటూ తనను టార్గెట్ చేసిన వారికి చురకత్తిలాంటి సూక్తితో బదులిచ్చాడు. ఈ కోట్ను కోహ్లి తన ట్విటర్ ఖాతాలో షేర్ చేయగా, ప్రస్తుతం ట్రెండింగ్లో ఉంది. కాగా, విరాట్ కోహ్లి 2019 నవంబర్ 22 తర్వాత అంతర్జాతీయ క్రికెట్లో మూడంకెల స్కోర్ చేసింది లేదు. అంతకుముందు కెరీర్లో 70 శతకాలు బాదిన రన్ మెషీన్.. ఈ మధ్యకాలంలో ఒక్క శతకం కూడా చేయలేకపోయాడు. దీంతో అతనిపై ముప్పేట దాడి మొదలైంది. చాలామంది వ్యతిరేకులు కోహ్లిని టీమిండియా నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కోహ్లి ఇన్స్టా వేదికగా విమర్శకుల నోళ్లు మూయించే ప్రయత్నం చేశాడు. తన ఫామ్పై ఎవ్వరూ నోటికి వచ్చినట్లు మాట్లాడవద్దని పరోక్ష సందేశాన్ని పంపాడు.ఇదిలా ఉంటే, కోహ్లి ఫామ్పై ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు విమర్శలు గుప్పిస్తుంటే.. టీమిండియా కెప్టెన్ రోహిత్శర్మ మాత్రం కింగ్ కోహ్లికి మద్దతుగా నిలిచాడు. కోహ్లిని కార్నర్ చేస్తున్న వారికి హిట్మ్యాన్ తనదైన శైలిలో బదులిస్తున్నాడు. తాజాగా పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ కూడా కోహ్లికి అండగా నిలబడాలని నిర్ణయించుకున్నాడు. కోహ్లి తన ఫామ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హార్ట్ టచింగ్ ట్వీట్ను పోస్టు చేశాడు.

## కోహ్లి విషయంలో బీసీసీఐ వైఖరిపై ఇంగ్లండ్ మాజీ బౌలర్ సంచలన వ్యాఖ్యలు

క్రికెట్ సర్కిల్స్లో ప్రస్తుతం ఏ ఇద్దరు ముగ్గరు కలిసినా టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి ఫామ్ విషయమే చర్చకు వస్తుంది. అంతర్జాతీయ క్రికెట్లో కోహ్లి సెంచరీ చేసి దాదాపు 1000 రోజులు కావస్తుండటంతో అభిమానులు, విశ్లేషకులు, మాజీలు తమ తమ అభిప్రాయాలను రకరకాల వేదికలపై షేర్ చేస్తున్నారు. కొందరు గణాంకాలు చూపుతూ కోహ్లికి అనుకూలంగా మాట్లడుతుంటే.. మరికొందరు రన్ మెషీన్కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా కోహ్లి పేలవ ఫామ్తో టీమిండియాలో కొనసాగడంపై ఇంగ్లండ్ మాజీ బౌలర్ మాంటీ పనేసర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కోహ్లి వరుసగా విఫలమవుతున్నా బీసీసీఐ అతనికి వరుస అవకాశాలు కల్పిస్తున్న విషయంలో కొత్త కోణాన్ని బయటపెట్టాడు. విశ్వవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ కలిగిన కోహ్లిపై వేటు వేస్తే స్పాన్సర్ల రూపంలో బీసీసీఐ భారీ నష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, అందుకే బీసీసీఐ కోహ్లిపై వేటు వేసే సాహసం చేయలేకపోతుందని వివాదాస్పద ఆరోపణలు చేశాడు. డబ్బు కోసమే బీసీసీఐ ఇదంతా చేస్తుందని, దీని వల్ల టీ20 వరల్డ్కప్లో టీమిండియా విజయావకాశాలు దెబ్బ తింటాయని అన్నాడు. కోహ్లి బీసీసీఐతో పాటు పలు బడా కంపెనీలకు ఆదాయ వనరుగా ఉన్నాడని, కోహ్లిని టీమిండియా నుంచి తప్పిస్తే సదరు కెంపెనీలు దివాలా తీస్తాయని, అందుకే బీసీసీఐ కోహ్లి విషయంలో ఆచితూచి వ్యవహరిస్తుందని తెలిపాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190